# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 132, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం -25 - జూలై - 2025


## కర్ణాటకలోనూ కులగణన.. ఈసారి మొబైల్ యాప్‌తో సర్వే



సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 వరకు

## 15 రోజులపాటు సర్వే

సర్వేలో పాల్గొననున్న 1.65 లక్షల మంది ఎన్యుమరేటర్లు

రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించనున్న సర్వే నివేదిక

కర్ణాటక: కర్ణాటక ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న సామాజిక-ఆర్థిక-విద్యా సర్వే (కుల గణన)కు సిద్ధమైంది. ఈ ఏడాది సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 వరకు 15 రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ బృహత్తర సర్వేను కర్ణాటక రాష్ట్ర మిగతా..2లో



2లో

ప్రధాని మోదీ యూకే

## పర్యటన షురూ..

**వాణిజ్య ఒప్పందం, ద్వైపాక్షిక సంబంధాలపై దృష్టి**

లండన్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన యూకే విదేశాంగమంత్రి

బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో విస్తృత చర్చలు జరపనున్న మోదీ

స్వేచ్ఛా వాణిజ్యం, సీఎస్‌పీ బలోపేతంపై దృష్టి

# ఒక్క పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైంది

**భారీ వర్షాలు.. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవాలి**

- ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించింది
- ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పుల నుంచి గట్టెక్కింది
- 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుంది



వివరాలు 2లో..


హైదరాబాద్: ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచిందని పేర్కొన్నారు. ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పుల నుంచి గట్టెక్కిందని తెలిపారు. 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుందని వివరించారు. ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు.

### తెలంగాణ కులగణనపై పార్టీ ఎంపీలకు సీఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజంటేషన్

తెలంగాణలో కుల గణనపై కాంగ్రెస్ ఎంపీలకు సీఎం రేవంత్ రెడ్డి ఇస్తున్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కొనసాగుతోంది. ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్లో ప్రజెంటేషన్ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ప్రజెంటేషన్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొన్నం, నిపుణుల కమిటీ సభ్యులు కంచె ఐలయ్య పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం...

## మరింత బలపడే అవకాశం



2లో

ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం

రాగల 24 గంటల్లో మరింత బలపడుతుందన్న ఐఎండీ

అమరావతి విభాగం


ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ



2లో

## రష్యాలో ఘోరం.. కుప్పకూలిన ప్రయాణికుల విమానం.. 49 మంది మృతి

ఇంటర్నెట్ డెస్క్: రష్యాలో ఘోర ప్రమాదం



2లో

అనిల్ అంబానీ రిలయన్స్

## ఆఫీసులలో ఈడీ రెయిడ్

మనీలాండరింగ్ కేసులో భాగంగా సోదాలు

ముంబైతో పాటు ఢిల్లీ నుంచి అధికారుల రాక

ఆర్థిక అవకతవకలు జరిగాయంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సీబీఐ

## భారతీయులను నియమించుకోవద్దు..

**టెక్ సంస్థలకు ట్రంప్ వార్నింగ్**



2లో

మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి టెక్ సంస్థలు భారతీయులను నియమించుకోవద్దన్న ట్రంప్

అమెరికన్లపై దృష్టిసారించాలని సూచన

లేనిపక్షంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరిక

క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ మధ్య

# దీర్ఘకాల భాగస్వామ్యం

**భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక ఒప్పందం... సంతకాలు చేసిన ఇరుదేశాలు**

- బ్రిటన్ లో పర్యటిస్తున్న భారత ప్రధాని మోదీ
- చారిత్రక ఒప్పందంపై సంతకాలు
- భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలైందన్న మోదీ
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం
- మోదీ, కీర్ స్టార్మర్ సమక్షంలో సంతకాలు చేసిన వాణిజ్య శాఖల మంత్రులు
- ఇరు దేశాల మధ్య 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా



ఢిల్లీ: బ్రిటన్ తో కీలక వాణిజ్య ఒప్పందం

భారత్, బ్రిటన్ దేశాలు చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్మార్టర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్య శాఖ మంత్రులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్ - బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతో పాటు ఇరు దేశాల మధ్య ప్రతి సంవత్సరం 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనాలు ఉన్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 4 రోజుల విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్ చేరుకున్నారు. లండన్ విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. యూకేలో ఆయన రెండు రోజులు పర్యటిస్తారు. జులై 25, 26 తేదీల్లో మాల్దీవులలో పర్యటిస్తారు.

అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆయన బ్రిటన్ పర్యటనలో ఉన్నారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. క్రికెట్ అనేది కేవలం ఒక ఆట మాత్రమే కాదని, అది ఒక ప్యాషన్ అని అభివర్ణించారు. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దేశాల మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం కోరుకుంటున్నామని తెలిపారు. "ఈ ఒప్పందంతో భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం

సెప్టెంబర్ 14, 15 వ తేదీలలో తిరుపతిలో

## జాతీయ మహిళా సాధికారిత సదస్సు

జాతీయ మహిళా సాధికారిత సదస్సుపై సమీక్ష నిర్వహించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు



2లో

ఎప్పటికీ గుర్తుండిపోయేలా సదస్సు నిర్వహిస్తామన్న అయ్యన్న పాత్రుడు

సదస్సులో చర్చించిన అంశాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి



2లో

## ఐపీఎంలో 150 పోస్టుల భర్తీకి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలంటే ఆరోగ్య పరిరక్షణ అవగాహన పెరగాలన్న సీఎం

అవసరం లేకున్నా సిజేరియన్లు సరికాదన్న సీఎం చంద్రబాబు

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించిన సీఎం




అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో

## క్యూపీఐఏఐ భాగస్వామ్యం... చంద్రబాబు కీలక చర్చలు

సీఎం చంద్రబాబుతో క్యూపిఐఏఐ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ భేటీ

అమరావతిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు

ముందుకువచ్చిన క్యూపీఐఏఐ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో క్యూపీఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిగతా..2లో



2లో

## విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు నేడు టెండర్లు

ఏపీలో కీలక మెట్రో ప్రాజెక్టులకు మరో ముందడుగు పడింది

మొత్తం రూ.21,616 కోట్లతో ఈ రెండు ప్రాజెక్టులకు టెండర్లు

విశాఖ మెట్రో రైలుకు రూ.11,498 కోట్లతో, విజయవాడ మెట్రోకు రూ.10,118 కోట్లతో టెండర్లు

# సెప్టెంబర్ 14, 15 వ తేదీలలో తిరుపతిలో జాతీయ మహిళా సాధికారిత సదస్సు

తిరుపతి: సెప్టెంబరు 14, 15 తేదీల్లో తిరుపతిలోని తాజ్ హోటల్‌లో జాతీయ మహిళా సాధికారిత సదస్సు నిర్వహించనున్నట్లు అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపారు. తిరుపతి కలెక్టరేట్‌లో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి ఆయన సదస్సు నిర్వహణపై జిల్లా యంత్రాంగంతో సమీక్షించారు. దేశంలోని 31 అసెంబ్లీలలో మహిళా కమిటీలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కమిటీల ద్వారా అనేక సమస్యలపై చర్చలు జరుగుతుంటాయని తెలిపారు. ప్రతి సమస్యను స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పరిష్కరించాలంటే కష్టమైన పనని, అందుకోసమే ఇలాంటి సదస్సులు నిర్వహించి అందులో చర్చా విధానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వివరించారు. ఈ నేపథ్యంలోనే చట్టసభల జాతీయ మహిళా సాధికారిత సభ్యుల సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తొలుత విశాఖలో నిర్వహించాలని అనుకున్నా శ్రీవారు కొలువైన తిరుపతిలో నిర్వహించాలని పార్లమెంట్ స్పీకర్ ఓంబిర్లా సూచించారన్నారు. ఎప్పటికీ గుర్తుండిపోయేలా సెప్టెంబరు 14, 15 తేదీలలో తిరుపతిలో ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ప్రతి రాష్ట్రం నుంచి ఆరుగురు, ప్రతి అసెంబ్లీ నుంచీ ఆరుగురు చొప్పున మహిళా ప్రజాప్రతినిధులు హాజరవుతారని ఆయన చెప్పారు. ఇలా 300 మందికి పైగా హాజరయ్యే సభ్యులు రెండు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి ఆ నివేదికను పార్లమెంటు, అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు. సదస్సు అనంతరం సభ్యులు తిరుమల, శ్రీకాళహస్తి, శ్రీసిటీ, శ్రీహరికోట, చంద్రగిరి కోటను సందర్శిస్తారని చెప్పారు. వీరి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఉప సభాపతి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మహిళాభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఎక్కడా లేనివిధంగా చట్టసభల్లో, పదవుల కేటాయింపులో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడు, ఈవో శ్యామలరావు, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.




## రష్యాలో ఘోరం.. కుప్పకూలిన ప్రయాణికుల విమానం.. 49 మంది మృతి

ఇంటర్నెట్ డెస్క్: రష్యాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. 49 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం అమూర్ ప్రాంతంలో కుప్పకూలింది. తొలుత ఈ విమానం అదృశ్యమైనట్లు వార్తలు రాగా.. కాసేపటికే అది కూలిపోయినట్లు అధికారులు నిర్ధరించారు. ఈ దుర్ఘటనలో విమానంలోని ప్రయాణికులందరూ మృతిచెందారు. అంగారా ఎయిర్‌లైన్‌కు చెందిన ఏఎన్‌-24 విమానం గురువారం ఉదయం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ అవ్వాల్సి ఉండగా.. ఉన్నట్టుండి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎమర్జెన్సీ సర్వీసెస్‌ను సిద్ధం చేశారు. విమానం కోసం గాలించగా.. గమ్యస్థానానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో అది కూలిపోయినట్లు గుర్తించారు. ఘటనా స్థలంలో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ప్రమాదం ధాటికి విమానం పూర్తిగా కాలిపోయింది. రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకునేందుకు యత్నిస్తున్నారు. ఈ విమానం తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా.. పరిస్థితులు అనుకూలించలేదట. రెండోసారి ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. రాడార్ నుంచి గల్లంతై కూలినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 43 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ప్రయాణికుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నట్లు రష్యన్ మీడియా కథనాలు వెల్లడించాయి. విమానం కూలిన ప్రాంతంలో శకలాలకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ప్రమాదంలో మొత్తం 49 మంది మరణించారని ఎమర్జెన్సీ సర్వీసెస్ చెప్పినట్లు రష్యా అధికారిక మీడియా కథనాలు వెల్లడించాయి. ల్యాండింగ్ సమయంలో వాతావరణం అనుకూలించకపోవడం, పైలట్ తప్పిదం కారణంగానే ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో
## క్యూపీఐఏఐ భాగస్వామ్యం...

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో క్యూపీఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా ఏపీ ప్రభుత్వంతో చేయి కలుపుతోంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపీఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి క్యూపీఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలు

రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరిస్తుందని భావిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్ధంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్ధంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగుపరిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ టెక్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపీఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఒక్క పథకం అనేక విప్లవాత్మక
## మార్పులకు కారణమైంది

మొదటి పేజి తరువాయి



సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. "ఈ ఒక్క పథకం వల్ల ఆర్టీసీలో ఆడబిడ్డల ఆక్యుపెన్సీ 35 నుంచి 60 శాతానికి పెరిగింది. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి ..ఇక ఆర్టీసీ కథ కంచికే అన్నట్లుగా పరిస్థితి ఉండేది. పేదవాడి ప్రగతి రథ చక్రం ఇక చరిత్ర పుటల్లోకి జారిపోతుందనే విధంగా ఉండేది. అక్కడ నుంచి మొదలైన ప్రయాణం నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు సాయం చేసింది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

భారీ వర్షాలు.. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవాలి: సీఎం రేవంత్ ఆదేశం

తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం.. అక్కడి నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. "లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలి" అని సీఎం రేవంత్ ఆదేశించారు.

### బంగాళాఖాతంలో అల్పపీడనం...
## మరింత బలపడే అవకాశం

ఢిల్లీ: ఉత్తర బంగాళాఖాతంలో ఈ ఉదయం అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని తెలిపింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం మరింత బలపడే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ పశ్చిమ బెంగాల్, దానికి అనుకుని ఉన్న ఉత్తర ఒడిశా తీరాల వైపు కదిలే సూచనలు ఉన్నాయని వివరించింది. కాగా, ఈ అల్పపీడనంపై ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) అప్ డేట్ ఇచ్చింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## అనిల్ అంబానీ రిలయన్స్ ఆఫీసులలో ఈడీ రెయిడ్

ఢిల్లీ: రిలయన్స్ కమ్యూనికేషన్స్ అధినేత అనిల్ అంబానీకి చెందిన ఆఫీసులలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఈ రోజు ఉదయం నుంచి సోదాలు చేస్తున్నట్లు సమాచారం. ముంబై, ఢిల్లీలోని ఆఫీసుల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ సోదాల కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా అధికారులు ముంబైకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే, అనిల్ అంబానీ నివాసంలో మాత్రం తనిఖీలు జరగడం లేదని సమాచారం. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ సంస్థలు మనీలాండరింగ్ కు పాల్పడ్డాయనే ఆరోపణలతో ఈ సోదాలు చేపట్టినట్లు అధికార వర్గాల సమాచారం. రిలయన్స్ కమ్యూనికేషన్స్ తో పాటు అనిల్ అంబానీకి చెందిన ఇతర కంపెనీలలో ఆర్థిక అవకతవకలు జరిగాయంటూ ఇటీవల సీబీఐ రెండు ఎఫ్ఐఆర్ లు నమోదు చేసింది. అదేవిధంగా, రిలయన్స్ కమ్యూనికేషన్స్‌తో పాటు ఆ సంస్థ ప్రమోటర్-డైరెక్టర్ అనిల్ అంబానీని ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్‌బీఐ 'మోసపూరితం' అని పరిగణించిన సంగతి తెలిసిందే.

### భారతీయులను నియమించుకోవద్దు..
## టెక్ సంస్థలకు ట్రంప్ వార్నింగ్

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి టెక్ సంస్థలకు భారతీయులను నియమించుకోవద్దంటూ వార్నింగ్ ఇచ్చారు. అమెరికన్లపై దృష్టిసారించాలని సూచించారు. లేనిపక్షంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు నిన్న వాషింగ్టన్ డీసీలో జరిగిన ఏఐ సదస్సులో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా టెక్ కంపెనీల ప్రపంచవాద ధోరణిని ఆయన తీవ్రంగా విమర్శించారు. చాలామంది అమెరికన్లు తమను పట్టించుకోవడం లేదన్న భావనలో ఉన్నారని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికాలో లభించిన స్వేచ్ఛను వాడుకొని చాలా టెక్ సంస్థలు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయని, తన పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయని హెచ్చరించారు. "మన దేశంలోని భారీ టెక్ సంస్థలు చైనాలో కంపెనీలు నిర్మిస్తూ.. భారతీయ ఉద్యోగులను నియమించుకొంటూ.. ఐర్లాండ్‌ను అడ్డంపెట్టుకుని తక్కువ లాభాలు చూపుతూ స్వేచ్ఛను అనుభవించాయి. ఆ విషయం మీకు తెలుసు. అమెరికన్ల అవకాశాలను పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యం చేయడం వంటివి జరిగాయి. ట్రంప్ పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయి. ఏఐ రేసులో విజయం సాధించాలంటే సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశభక్తి అవసరం. ఇక్కడ ఉన్న టెక్ కంపెనీలు అమెరికా కోసమే. దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తూ పని చేయాలి. మీరూ అదే చేయాలి. నేను కోరుకునేది కూడా అదే" అని ట్రంప్ అన్నారు.

### క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ మధ్య
## దీర్ఘకాల భాగస్వామ్యం

మొదటి పేజి తరువాయి

"ఈ ఒప్పందంతో భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలైంది. ఇరుదేశాలు విజన్-2035 లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. రక్షణ, భద్రత, కృత్రిమ మేధ (ఏఐ), విద్య, సైబర్ సెక్యూరిటీ, ఇతర రంగాల్లో కలిసి ముందుకు సాగాలని నిర్ణయించాం. 6 బ్రిటన్ వర్సిటీలు భారత్ లో క్యాంపస్ లు ఏర్పాటు చేస్తున్నాయి" అని వివరించారు. ఇక, పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. "తీవ్రవాదం విషయంలో రెండు అభిప్రాయాలకు చోటు లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచ దేశాల మధ్య శాంతి పెంపొందించే విషయంలో భారత్-బ్రిటన్ కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణ వాదానికి కాలం కాదు ఇది శాంతికి సమయం" అని మోదీ స్పష్టం చేశారు. అటు, అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపైనా ప్రధాని మోదీ స్పందించారు. "అహ్మదాబాద్ విమాన దుర్ఘటనలో బ్రిటన్ లోని ఎన్నారైలు కూడా ఉన్నారు. విమాన ప్రమాద మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నాను. ఎన్నారైలు భారత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నారు. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు భారత్ కు రావాలని ఆయనను ఆహ్వానిస్తున్నాను" అని పేర్కొన్నారు.

### మద్యం కుంభకోణం.. ప్రజలకు జగన్
## సూటిగా సమాధానం చెప్పాలి: షర్మిల



గన్నవరం: వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక కుట్రలను పూర్తిగా వెలికితీయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఇది ఓ ఆర్థిక నేరమని.. బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్‌ను నిలిపివేశారని ఆరోపించారు. ప్రజలకు మాజీ సీఎం జగన్ సూటిగా సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. గన్నవరం విమానాశ్రయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. "మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివరి కొనుగోలు వరకు అవినీతి జరిగిందని అర్థమవుతోంది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలోనూ కేవలం నగదు రూపంలో అమ్మకాలు చేశారు. రూ.3500 కోట్ల మద్యం స్కాం మాత్రమే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలని క్యాష్‌తోనే అమ్మకాలు చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి విచారణ జరగాలి. నాన్ డ్యూటీ పేమెంట్‌లు మొత్తం బ్లాక్‌లో జరిగాయి. బ్రాండెడ్ మద్యాన్ని నిలిపివేసి.. చీప్ లిక్కర్‌ను ఎందుకు ప్రోత్సహించారు?ఇదంతా కుట్రతో జరిగింది. ఐదేళ్లలో 30లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయి. 30వేల మందికి పైగా చనిపోయారు. సిట్, సీఎం చంద్రబాబు ఈ అంశాలపై దృష్టి పెట్టాలి. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలి. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉంది. జగన్ కూడా వీటికి సమాధానం చెప్పాలి. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ద్వారానే మద్యం అమ్మకాలు ఎందుకు చేశారో ప్రజలకు తెలపాలి. ఆయన తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే తరచూ చెబుతున్నారు. రుషికొండను ఎందుకు తవ్వారో ఇంతవరకు సమాధానం చెప్పలేదు. వివేకా హత్య కేసులో సాక్షి ఛానల్ తొలుత హార్ట్ ఎటాక్ అని ఎందుకు ప్రసారం చేసిందో తెలియదు. అసలు అంశాలను మరుగున పెట్టి ప్రజల్ని మభ్యపెట్టడంలో జగన్ దిట్ట" అని షర్మిల వ్యాఖ్యానించారు.

## ఐపీఎంలో 150 పోస్టుల భర్తీకి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

అమరావతి: మెరుగైన వైద్య సేవలందించడమే కాకుండా, ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ప్రజల ఆహారపు అలవాట్ల నుంచి ఆర్గానిక్ ఉత్పత్తుల వినియోగం వరకు కార్యాచరణ అమలు చేయాలని ఆయన ఆదేశించారు. సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు నిన్న సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తులో వైద్య ఖర్చులు ప్రజలకు భరించలేని ఆర్థిక భారంగా మారే ప్రమాదం ఉందని, ఈ భారం తగ్గాలంటే ఆరోగ్యంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుతం ఉన్న ఆహారపు అలవాట్లను కొనసాగిస్తే క్యాన్సర్ వంటి ప్రాణాంతక జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని, పురుగు మందులు లేని ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ దిశగా రైతులు, ప్రజలను చైతన్యం చేయాలని, ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అవసరం లేకున్నా సిజేరియన్లు చేయడం సరికాదని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఉండాలనే ప్రభుత్వ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్నవారికి వైద్య సేవలు అందించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్దాలని తెలిపారు. అవసరమైతే ఔట్ సోర్సింగ్ సేవలు తీసుకోవాలని, మెడికల్ కాలేజీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో డీమ్డ్ యూనివర్సిటీల ఏర్పాటుపై దృష్టి సారించాలని చెప్పారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టరేట్‌లో పోస్టులను భర్తీ చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రిని కోరారు. 723 పోస్టులకు గానూ కేవలం 143 మంది మాత్రమే ఉన్నారని మంత్రి చెప్పడంతో, ముందుగా 150 పోస్టులను భర్తీ చేసేలా ప్రక్రియ చేపట్టాలని సీఎం ఆదేశించారు. అలాగే విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులకు రిజిస్ట్రేషన్లు చేసే అంశంపై ఉన్న సమస్యను పరిష్కరించాలని మంత్రి సత్యకుమార్ కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వైద్య విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, టాటా ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 వరకు
## 15 రోజులపాటు సర్వే

మొదటి పేజి తరువాయి



ఈ ఏడాది సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 వరకు 15 రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ బృహత్తర సర్వేను కర్ణాటక రాష్ట్ర వెనుకబాటు తరగతుల కమిషన్ నిర్వహించనుంది. అక్టోబర్ చివరి నాటికి దీని నివేదికను సమర్పించాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆదేశించారు. ఈ సర్వే నివేదిక రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించనుంది.

సర్వే లక్ష్యం.. నూతన విధానం

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధ్యక్షతన నిన్న జరిగిన సన్నాహక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. "కుల వివక్షను నిర్మూలించడమే ఈ సర్వే ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలోని 7 కోట్ల మంది ప్రజలను కవర్ చేసే ఈ సర్వే దేశానికి ఆదర్శంగా నిలవాలి" అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. ఈ సర్వేలో వ్యక్తుల ఆర్థిక స్థితి, భూమి యాజమాన్యం, సామాజిక గుర్తింపు వంటి సమగ్ర వివరాలను సేకరిస్తారు. 2015లో నిర్వహించిన సర్వేను వొక్కలిగ, వీరశైవ-లింగాయత్ సామాజిక వర్గాలు విమర్శించాయి. దీంతో ఆ నివేదికను పక్కన పెట్టి, ఇప్పుడు కొత్త సర్వేకు శ్రీకారం చుట్టారు. గతంలో కాంతరాజు కమిషన్ 54 ప్రశ్నలతో మాన్యువల్‌గా సర్వే నిర్వహించగా, ఈసారి మొబైల్ యాప్‌ను ఉపయోగించి మరిన్ని అంశాలను చేర్చనున్నారు. సర్వేను విజయవంతం చేయడానికి 1.65 లక్షల మంది ఎన్యుమరేటర్లు, ఉపాధ్యాయులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొంటారు.

### పాకిస్థాన్ కవ్వింపు చర్యలు..
## 6 డ్రోన్లను కూల్చివేసిన భారత్

ఢిల్లీ: పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పంజాబ్‌లోని అమృత్‌సర్ సమీపంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలు, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు కుట్ర పన్నింది. ఈ క్రమంలో పాకిస్థాన్ పంపించిన ఆరు డ్రోన్లను బీఎస్ఎఫ్ కూల్చివేసింది. ఈ ఘటనలో మూడు తుపాకులు, మ్యాగజీన్లతో పాటు ఒక కిలో హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు బీఎస్ఎఫ్ అధికారులు మీడియాకు వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమైంది. అవి పాక్‌కు చెందిన డ్రోన్లుగా గుర్తించి వెంటనే ప్రతిస్పందించి వాటిని కూల్చివేసింది. మోథే సమీపంలో ఐదు డ్రోన్లను కూల్చిన బీఎస్ఎఫ్, మూడు తుపాకులు, మూడు మ్యాగజీన్‌లు, దాదాపు 1.07 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. గురువారం తెల్లవారుజామున అట్టారీ దాల్ గ్రామానికి సమీపంలో మరొక డ్రోన్‌ను కూల్చివేశారు. వీటితో పాటు దాల్ సమీపంలోని పంట పొలాల్లో తుపాకీ విడిభాగాలు, ఒక మ్యాగజీన్‌ను గుర్తించారు.

## విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులకు నేడు టెండర్లు

అమరావతి: ఏపీలో కీలక మెట్రో ప్రాజెక్టులకు మరో ముందడుగు పడింది. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు శుక్రవారం టెండర్లు పిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు వ్యయంలో 40శాతం పనులకు తొలుత టెండర్లు పిలవనుంది. మొత్తం రూ.21,616 కోట్లతో ఈ రెండు ప్రాజెక్టులకు టెండర్లు ఆహ్వానించనున్నారు. విశాఖ మెట్రో రైలుకు రూ.11,498 కోట్లతో, విజయవాడ మెట్రోకు రూ.10,118 కోట్లతో టెండర్లు పిలవనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 50:50 భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టుల నిర్మాణాలు జరగనున్నాయి. విశాఖ మెట్రోకు రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద వీఎంఆర్డీఏ నుంచి రూ.4,101 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. విజయవాడ మెట్రోకు సీఆర్డీఏ నుంచి రూ.3,497 కోట్లు కేటాయించనున్నారు.

# ప్రధాని మోదీ యూకే పర్యటన షురూ..

అమరావతి: ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల (23-24) అధికారిక పర్యటన కోసం బుధవారం సాయంత్రం లండన్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనలో యూకేతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై సంతకం చేయడంతో పాటు, సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని (సీఎస్‌పీ) మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తారు. లండన్‌లోని విమానాశ్రయంలో మోదీకి యూకే విదేశాంగ మంత్రి (ఇండో-పసిఫిక్ ఇన్‌చార్జ్) కేథరీన్ వెస్ట్, యూకేలోని భారతీయ హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి, న్యూఢిల్లీలోని బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ ఘన స్వాగతం పలికారు. లండన్ శివార్లలో పలువురు నాయకులు, విద్యార్థులు, పార్లమెంటు సభ్యులు మోదీకి ఉత్సాహంగా స్వాగతం పలికారు. "ఇది ఇరు ప్రభుత్వాలకు, ముఖ్యంగా భారతీయ డయాస్పోరాకు గొప్ప సాఫల్యం. చాలా సంవత్సరాల తర్వాత ప్రధానమంత్రిని ఇక్కడ చూసేందుకు వారంతా ఉత్సాహంగా ఉన్నారు. ఇది చిన్న పర్యటన అయినప్పటికీ, ఆయనకు స్వాగతం పలికే అవకాశం మాకు లభించింది" అని ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ (ఓఎఫ్‌బీజేపీ) డయాస్పోరా గ్రూప్ అధ్యక్షుడు కుల్దీప్ షెఖావత్ పీటీఐ వార్తా సంస్థకు తెలిపారు.

కీర్ స్టార్మర్‌తో చర్చలు.. కింగ్ చార్లెస్‌తో భేటీ

తన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో విస్తృతమైన చర్చలు జరుపుతారు. స్టార్మర్ లండన్ సమీపంలోని బ్రిటిష్ ప్రధానమంత్రి అధికారిక గ్రామీణ నివాసం చెక్వర్స్‌లో మోదీకి ఆతిథ్యం ఇవ్వనున్నారు. మోదీ కింగ్ చార్లెస్ IIIని కూడా కలుస్తారు.



ఆర్థిక సంబంధాలపై ప్రధాన దృష్టి

ఈ పర్యటనలో వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ఆవిష్కరణలు, రక్షణ, విద్య, పరిశోధన, స్థిరత్వం, ఆరోగ్యం, ప్రజల మధ్య సంబంధాలు వంటి విస్తృత రంగాలలో సహకారంపై మోదీ దృష్టి సారించనున్నారు. "రెండు దేశాలలో సంపద, వృద్ధి, ఉద్యోగ సృష్టిని పెంపొందించడంపై దృష్టి సారించి, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై నాయకులు దృష్టి పెట్టనున్నారు" అని మోదీ లండన్ బయలుదేరే ముందు ప్రకటనలో తెలిపారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం ద్వారా రెండు దేశాల మధ్య దిగుమతులు, ఎగుమతులపై సుంకాలను తొలగించడం లేదా తగ్గించడం ద్వారా ఉత్పత్తులను మరింత పోటీతత్వంగా మార్చడం ఈ పర్యటన లక్ష్యం. 2030 నాటికి రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య విలువ 120 బిలియన్ డాలర్లకు చేరాలని రెండు పక్షాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

భారత్-యూకే వాణిజ్యం, పెట్టుబడులు

2023-24లో భారత్-యూకే ద్వైపాక్షిక వాణిజ్యం 55 బిలియన్ డాలర్లు దాటింది. యూకే భారతదేశానికి ఆరో అతిపెద్ద పెట్టుబడిదారుగా ఉంది. ఇప్పటివరకు 36 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టింది. బ్రిటన్‌లో దాదాపు 1,000 భారతీయ కంపెనీలు సుమారు 1,00,000 మందికి ఉద్యోగాలను అందిస్తున్నాయి. యూకేలో భారతీయ పెట్టుబడులు సుమారు 20 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

గత పర్యటనలు.. భేటీలు

మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత యూకేకు ఇది నాలుగో సందర్శన. ఆయన గతంలో 2015, 2018, 2021లో గ్లాస్గోలో జరిగిన సీవోపీ 26 శిఖరాగ్ర సమావేశం కోసం యూకేను సందర్శించారు. గత సంవత్సరం కాలంలో మోదీ, స్టార్మర్ రెండుసార్లు కలుసుకున్నారు. మొదట రియో డి జనీరోలో జరిగిన జీ20 శిఖరాగ్రంలో, ఇటీవల జూన్‌లో కెనడాలోని కననస్కిస్‌లో జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశంలో కలుసుకున్నారు.

### ఈ నెల 26 నుంచి సింగపూర్ లో
## సీఎం చంద్రబాబు పర్యటన

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన సింగపూర్ లో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం... రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. మొదటి రోజు... సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఏపీలో పెట్టుబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సీఎం పారిశ్రామిక వేత్తలను కోరనున్నారు.

ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమీ కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



రేగొండ, మండల రిపోర్టర్ - మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రం దుంపిల్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లిలో గురువారం జరిగింది. బాధిత రైతు వివరాల ప్రకారం మండలంలోని దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన బోయిని రవీందర్ కు గల పాడి గేదె రోజు వారి మేత లో భాగంగా పశువుల కాపరి మేతకు తోలుకెళ్లాడు. కాగా బాగిర్తిపేట గ్రామ శివారులో గల ఓ రైతు బావి మోటారుకు ఉన్న సర్వీస్ వైరు ప్రమాదవశాత్తు గేదెకు చుట్టుకొని అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన పశువుల కాపరి కాపాడే ప్రయత్నంచేయగా అతనికి కూడా షాక్ తగిలి అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డాడు. ఘటనకు నిర్లక్షపూరితంగా నేలపై సర్వీస్ వైరు ఉంచిన రైతు,విద్యుత్ శాఖ అధికారులే కారణమని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన గేదె సుమారు రూ.70 వేలు ఉంటుందని అంచనా వేశారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ పరంగా తమను ఆదుకోవాలని రైతు రవీందర్ కోరారు.

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను
# కలిసిన మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): మున్నూరు కాపు సంఘం తెలంగాణ మరియు మున్నూరు కాపు యువత ఆధ్వర్యంలో మున్నూరు కాపు రాజ్యసభ సభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనవల ప్రవీణ్ కుమార్. మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ మున్నూరు కాపు యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాద క్రాంతి మున్నూరు కాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి అనిల్ మరియు మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి డోంగ్లి శ్రీనివాస్ పటేల్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# న్యాయం కోసం ఎదురుచూస్తున్న వివాహిత



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన ఓ వివాహిత. బీర్కూర్ మండలం కేంద్రానికి చెందిన నల్లజేరు జ్యోతి అనే ఓ వివాహిత గత 16 సంవత్సరాల క్రితం బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి తో ప్రేమ వివాహం చేసుకున్నట్టు తెలిపారు. గత 16 సంవత్సరాల నుండి జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు నా భర్త వేరే వాళ్ళతో అక్రమ సంబంధం పెట్టుకొని నాకు అన్యాయం చేస్తున్నట్టు సదరు మహిళ ఆందోళన చెందుతుంది. నాకు నా కొడుకుకు అన్యాయం జరుగుతుందని న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు సదరు మహిళ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పై సమీక్షించిన...
# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



శుభోదయం న్యూస్ /పెద్దపల్లిజిల్లా ప్రతినిధి మహంకాళి జూలై 24: మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హౌసింగ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాకు 9 వేల 421 ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడత క్రింద కేటాయించగా ఇప్పటి వరకు 6 వేల 21 ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేసామని, నేటి వరకు 884 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి, 241 ఇండ్లు రూఫ్ స్థాయి, 90 ఇండ్లకు స్లాబ్ వేయడం జరిగిందని అన్నారు. హౌసింగ్ శాఖకు సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీర్ తన మండలం పరిధిలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్, బేస్మెంట్ వర్క్ నిర్మాణం జరిగేలా చూడాలని, లబ్ధిదారులతో వెంటనే సమావేశం నిర్వహించి పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని అన్నారు. నిబంధనల ప్రకారం 400 చదరపు గజాల నుంచి 600 చదరపు గజాల లోపు లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు సకాలంలో ప్రభుత్వ సహాయం అందేలా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మేస్త్రి - సెంట్రింగ్ చార్జీలు,
## ఇసుక సరఫరాపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



శుభోదయం న్యూస్ /పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి జూలై 24: పెద్దపల్లి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మేస్త్రి %ఽ% సెంట్రింగ్ చార్జీలు 400 చదరపు అడుగుల ఇంటికి 1,55,000 రూపాయలు, 600 చదరపు గజాల ఇంటి నిర్మాణానికి 2 లక్షల 20 వేల రూపాయలను ఖరారు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదలకు భారం కాకుండా ఇటీవల ఇటుక బట్టీల యాజమాన్యులతో చర్చించి అవసరమైన 12 వేల ఇటుకలను ఒక్కో ఇటుక 5 రూపాయల 50 పైసల చొప్పున సరఫరా చేసేందుకు ఒప్పించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. అదే విధంగా గ్రామాలలో పర్యటన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిర్ణీత చార్జీ కంటే మేస్త్రి చార్జీలు అధిక మొత్తంలో తీసుకుంటున్నారని తెలుసుకున్నామని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో మేస్త్రి సెంట్రింగ్ చార్జీలు 400 చదరపు అడుగుల ఇంటికి 1,55,000 రూపాయలు, 600 చదరపు గజాల ఇంటి నిర్మాణానికి 2 లక్షల 20 వేల రూపాయలను ఖరారు చేస్తున్నట్లు, దీనిపై ప్రతి మండలంలో సంబంధిత తహసిల్దార్ అధ్యక్షతన ఎంపీడీవో స్టేషన్ హోదా అధికారి మేస్త్రీలతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. నిర్ణీత చార్జీల కంటే అధికంగా మేస్త్రి సెంట్రింగ్ చార్జీలు వసూలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## అమావాస్య రోజు దాన ధర్మాలు చేస్తే పుణ్యఫలం : జంపన ప్రతాప్



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూలై 24: దాన ధర్మాల అమావాస్యను పురస్కరించుకుని కంటోన్మెంట్ న్యూ బోయినపల్లి లోని బాపూజీ నగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ, చిన్న తోకట్ట కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ ప్రతేక పూజలకు బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాటియా ముఖ్య అతిధిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వీరికి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువా తో సత్కరించారు. అనంతరం జంపన మాట్లాడుతూ.. అమావాస్య రోజు అన్నదానం చాలా పవిత్రమైందని , ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అజిత్ ,దుర్గయ్య, నర్సింహ,ప్రేమ్ ముదిరాజ్, రామారావు, శ్రీకాంత్, నరేందర్, జాజుల క్రాంతి, విఠల్ రావు, జాజుల సాయి అరుణ్ యాదవ్. స్థానికులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి స్ట్రీట్ లైట్స్
# అందజేసిన కసిరబోయిన లింగయ్య



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షులు కసర బోయిన లింగయ్య,తన సొంత నిధులతో గ్రామపంచాయతీకి 25 స్ట్రీట్ లైట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి సి సి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,అరురూ డెవలప్మెంట్,జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల శ్రీనివాస్,బండారు నరసింహారెడ్డి, నర్సాయిగూడెం మాజీ సర్పంచి తుమ్మల దామోదర్,వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనగాచారి,మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య,మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,సింగిల్ విండోడైరెక్టర్ ఆవుల స్వామి,మచ్చిగిరిగుట్ట డైరెక్టర్,బండి రవికుమార్,తుమ్మల మురళి,తుమ్మల సంతోష్,బుర్ర వాసుదే వ్,నిమ్మల రవికుమార్,కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యన్నారాయణ, ఎలిమినేటిసంతోష్,పిట్టలసుధాకర్, ఆవులఅంజయ్య,కసర బోయినఅంజయ్య, పసులఎన్నయ్య, విన్సెంట్,మీసాలమచ్చి,గ్రామ కార్యదర్శి రమేష్ ముదిరాజ్,సిబ్బంది, బోగారం అంజయ్య, దేశపాక అంజయ్య, నర్సింగరావు,తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి
# పునర్నిర్మాణానికి విరాళం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరుగ్రామపంచాయతీ అప్పిరెడ్డిపల్లి లోని శ్రీ ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి 5,000/ఐదు వేల రూపాయల విరాళాన్నిఆవులసత్యనారాయణ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, తుమ్మల శ్రీనివాస్, నరసయ్యగూడెం మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్, బండారునరసింహారెడ్డి, వలిగొండ ఓబీసీ సెల్ మండలాధ్యక్షుడు చిలకమర్రి కనకాచారి, సింగల్ విండోడైరెక్టర్ ఆవుల స్వామి, ఆరూరు యాదవ సంఘం అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య,తుమ్మల సంతోష్ కుమార్ తుమ్మలమురళి,మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండిరవికుమార్,అరూరు గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య,మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య,కాట బాలరాజ్,ఆవుల అంజయ్య,పసుల ఎన్నయ్య,కోయగూర మధు,ఆవుల అంజయ్య,సుక్క రామచంద్రం,గాద లింగయ్య,బత్తిని వెంకటేష్,మహేష్ కసర బోయిన నరసింహ,ఎలిమినేటి సంతోష్ ఎలిమినేటి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మగుడికి విరాళం అందజేసిన
# డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనీ అరూరు గ్రామ పంచాయతీ అప్పారెడ్డిపల్లిలోని ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి గతంలో 50,000/వేల రూపాయలు, గురువారం నాడు,25 వేల 116 రూపాయలు,మొత్తం 75,116 రూపాయలు గ్రామ ప్రజలకు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ,మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు,మచ్చగిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి,పోలపాక నరసింహ,సెవధల్ ఉపాధ్యక్షుడు కొప్పుల బాలరాజు,పాల సంఘం డైరెక్టర్లు రెబస్ సత్తయ్య,దమెర అంజయ్య,జినుకల మల్లేష్,మర్రి ముత్యాలు,చిలకమరి శ్రీనివాస్ చారి,సుక్క చెన్నయ్య,గాదె లింగయ్య,సుక్క శ్రీకాంత్,పెద్దిటిసతి రెడ్డి,పెద్దిటి మంజుల,జినుకల బాలరాజు,బాలనరసింహ,కసిరబోయిన నరసింహ,కోలూరి రామచంద్రం,జినుకల రాజు,కసిరబోయిన మహేష్,బుర్ర శ్రీకర్, ఎర్రసాయి,బుర్ర.శివ,స్వామి,జినుకల యాదయ్య,బతిని వెంకట్,ఆకుల మచ్చగిరి,జక్కుల ఐలయ్య,సంగి శంకరయ్య,నాగయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):జులై 27 ఆదివారం నాడు భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం కలదని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ గురువారం విలేకరులసమావేశంలో మాట్లాడుతూజిల్లాలోనిఉద్యమకారుల ముఖ్యుల సమావేశం ఉన్నందున ఈ సమావేశమునకు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తుమ్మల ప్రపులు రాంరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జారెడ్డి ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాదుహాజరవుతున్నారని ఆయన అన్నారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఆలస్యం అవుతున్న కొద్దీ ఎలా ముందుకు వెళ్లాలి ఉద్యమకారుల హక్కులను ఎలా సాధించుకోవాలి అనే దానిపై సమావేశం ఉంటుందని ఆయన అన్నారు.

## సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో
# పోయిన మొబైల్ బాధితుడికి అప్పగింత



రేగొండ, మండల రిపోర్టర్ - మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ గుర్తించి బాధితునికి అప్పగించినట్లు రేగొండ ఎస్సై ఎన్. సందీప్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి 20 రోజుల క్రితం అంబాల రవీందర్, అనే వ్యక్తి తన మొబైల్ పరకాల నుండి భూపాలపల్లికి వస్తున్న బస్సులో తన మొబైల్ ను పోగొట్టుకున్నాడు ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కానిస్టేబుల్ ప్రవీణ్, సిఈఐఆర్ పోర్టల్ సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న ఫోన్ గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. ఫోన్ విలువ దాదాపు 16,000 రూపాయలు ఉంటుందని బాధితుడు తెలపాడు. పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు బాధితుడు తెలియపరిచాడు.

## సిరికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో
# ఆస్పత్రి వద్ద కేటీఆర్ జన్మదిన వేడుకలు



రేగొండ,మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మాజీ స్పీకర్ సిరికొండ తనయుడు సిరికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని భూపాలపల్లి నియోజకవర్గం లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యుల కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు నియోజకవర్గం లోని పలు మండలాలతో పాటు నిర్వహించడం కార్యక్రమాలు చేపట్టారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో 100 పడకల ఆసుపత్రిలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ తెలంగాణ ప్రజలకు ఇంకా మరింత సేవలు చేయాలని వారు టిఆర్ఎస్ శ్రేణులు ఆకాంక్షించారు.

## తిరుమలగిరిలో సీనియర్ నాయకులు కే.బీ శంకరరావు
## ఆధ్వర్యంలో..... ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్), జూలై 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం తిరుమలగిరిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు కేబి శంకర్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఐటీ రంగంలో యువతకు అనేక ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసుదేవన్, అమర్, బాలకృష్ణ, రాజు, శ్రీనివాస్, సాయి శీలన్, వినయ్ కుమార్, అశోక్ కుమార్, చిన్న, జహంగీర్, కృష్ణ, ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

## గంజాయి ట్రాన్స్పోర్ట్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులకు
# 5 సంవత్సరాల కఠిన కారగారా జైలు శిక్ష

శుభోదయం న్యూస్ /పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి జులై 24:గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ 2017వ సంవత్సరంలో ఆర్టీసీ బస్ స్టాండ్ గోదావరిఖనిలో పెట్రోలింగ్ చేయుచుండగా అనుమానస్పదంగా తిరుగుతున్న పై ఇద్దరూ 1. ప్రసన్ జిత్ రాయ్ 2. కమలేష్ గోల్డర్ వ్యక్తులను ఆపి వారి వద్ద ఉన్న బ్యాగ్ లను చెక్ చేయగా ఒక్కొక్కరీ వద్ద 5కిలోల గంజాయి మొత్తం 10 కిలోలు దొరికింది, వీరు ఒరిస్సా లో గుర్తు తెలియని వ్యక్తి దగ్గర కొనుగోలు చేసినారు, అప్పటి ఇన్స్పెక్టర్ జి.కృష్ణ ఎఫ్ ఐ ఆర్ చేసి కేసును పరిశోధన ప్రారంభించి విచారణ చేసి నేరస్తులను అరెస్టు చేసి జ్యూడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది, తదుపరి నేర పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేయడం జరిగింది. జిల్లా జడ్జి కోర్టు పెద్దపల్లి కోర్టులో కేసు విచారణ జరిగింది. గౌరవ కె. సునీత జడ్జి ఇరువురి వాదనలు విని తదనంతరం నేరస్తులు నేరం చేసినట్లు ఋజువుకావడం వలన వారికి 05 సంవత్సరాల కాలం కఠిన కారగారా జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి 10,000/- రూపాయల జరిమానా విధించారు. నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. పెద్దపల్లి డిసిపి. పి. కరుణాకర్,యం. రమేష్ ఏసీపీ గోదావరిఖని పర్యవేక్షణ లో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనారెడ్డి కోర్ట్ కానిస్టేబుల్. అరుగొండ. సతీశ్ కుమార్ పిసి .754, సి ఎం ఎస్ : పి.కోటేశ్వర రావు హెచ్ సి . 2465 లను రామగుండం శ్రీ. అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., (డి ఐ జి )ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు తెలిపారు.

# ఫర్టిలైజర్ దుకాణాలను
# తనిఖీ చేసిన ఎంపీడీవో జలంధర్ రెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోనీ ఫెర్టిలైజర్ దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో ఉన్న ఫెర్టిలైజర్ దుకాణాల దగ్గరికి వెళ్లి తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి తనిఖీలో గోడౌన్ లోని యూరియా నిల్వలు (యాస్ ఫర్ ఈ పి ఓ ఎస్ గ్రౌండ్ స్టాక్) సూచనలు ఇవ్వటం జరిగింది. మీరు రైతులకు తప్ప ఇతరులకు విక్రయించిన యెడల కఠిన చర్యలు తీసుకోబడునని చెప్పడము జరిగింది. ఫెర్టిలైజర్ దుకాణం దగ్గరికి వచ్చిన రైతులతో కూడా మాట్లాడి యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయి చింతించవల్సిన అవసరం లేదు అని రైతులకు తెలియజేయడం జరిగింది.

## నాణ్యమైన వైద్య సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల
# ద్వారానే సాధ్యం : కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జూలై 24 శుభోదయం న్యూస్: ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వేగం పెంచాలి. బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థుల నాణ్యమైన మెనూ అందించాలి. గురువారం వెల్దుర్తి మండలం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. నాణ్యమైన వైద్య సేవలు, ఇందిరమ్మ ఇండ్ల సమర్థ పురోగతి, సంక్షేమ శాఖ వసతి గృహాల పనితీరుపై సుడిగాలి పర్యటన నిర్వహించిన కలెక్టర్ రాహుల్ రాజ్, వెల్దుర్తి మండలం లో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటిస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు సలహాలు అందిస్తున్నారు ఈ పర్యటనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని దానికి అనుగుణంగా జ్వరాలకు సంబంధించి మందులు అందుబాటులో ఉంచుకోవాలని, రోగులకు ఉత్తమ వైద్య సేవలు లక్ష్యంగా పనిచేయాలన్నారు, అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలిస్తూ త్వరితగతిన ఇల్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం ద్వారా దశలవారీగా బిల్లు లబ్ధిదారుని అకౌంట్లో జమవుతుందని తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని పరిశీలిస్తూ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని, కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల మౌలిక వసతులతో ప్రభుత్వం విద్యాసంక్షేమానికి విశేష కృషి చేస్తుందని మంచిగా చదువుకుని విద్యను అభ్యసించే పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ లో నీటిని పంపిణీ చేసే 240 హెచ్పి మోటర్ చోరీ సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిపిఎం నాయకులు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 25 (శుభోదయం న్యూస్) : సమ్మర్ స్టోరేజ్ బ్యాంకులో ఉన్న నీటిని పంపిణీ చేసే మోటర్ ను చూరి గురైనట్లు సిపిఎం నాయకులు పేర్కొన్నారు గురువారం వారు సమ్మర్ స్టోరేస్ ట్యాంకును సందర్శించి గురైన ప్రాంతాన్ని సందర్శించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎవరో అగాంతకులు దొంగలిచారని తెలుసుకొని సిపిఎం పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. ఈ ఘటనకు కారణమైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ గుంతకల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రిజర్వాయర్కు నీటిని పంపిణీ చేసే 240 హెచ్పి మోటర్ ను దొంగలించడం చాలా దురదృష్టకరం మున్సిపల్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడం వలన ఈ పంపింగ్ మోటర్ దొంగతనం జరిగింది దాదాపుగా ఒకటిన్నర టన్ను బరువు లక్షలు విలువ చేసే ఈ మోటర్ ను దొంగలించడం అనేది గుంతకల్ ప్రజలకు అనుమాన స్పదంగా ఉంది నిరంతరం సిబ్బంది ఉండి కూడా ఈ మోటార్ను దొంగలించారంటే ఇది ముమ్మాటికి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే పట్టణ ప్రజలు కోట్ల రూపాయలు పన్నులు కడుతుంటే ఆ డబ్బు దొంగల పాలవుతావుంది ఇప్పటికైనా ఆ దొంగలను వెంటనే పట్టుకొని వారిని శిక్షించాలని. తిరిగి ఇటువంటి ఘటనలు జరగకుండా నిఘా ను పెంచాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జగ్గిలి రమేష్, సాకే నాగరాజు, సురేంద్రబాబు, పట్టణ కమిటీ నాయకులు రాము నాయక్, అబ్దుల్లా, తిమ్మప్ప, ప్రసాద్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

### చౌడమ్మ దేవి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా

## నైరుతి రెడ్డి ప్రత్యేక పూజలు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 25 (శుభోదయం న్యూస్) : చౌడమ్మ దేవి అమ్మవారి జయంతిని పురస్కరించుకుని తాడిపత్రి మండలం ఎర్ర గుండ్లపల్లి గ్రామంలో ఉన్న చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవాలయంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ కమిటీ వారు ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## అమావాస్య సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో విశేష పూజలు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జులై25 (శుభోదయం న్యూస్): మద్దికేర గ్రామంలో వెలిసిన కలియుగ ప్రత్యక్ష దైవం సంతాన వరదుడు కోరిన కోరికలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రదాత అయిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా స్వామివారికి అభిషేకం విశేష పూజలు అన్నదాన కార్యక్రమం జరుపబడినది కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తాదులు పాల్గొని తమ మొక్కలు చెల్లించుకున్నారు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం మద్దికేర.



## ఐఓసీలో కామ్రేడ్ టీఎస్ రంగరాజన్ 86వ జయంతి వేడుకలు

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 25 (శుభోదయం న్యూస్) : కామ్రేడ్ టీఎస్ రంగరాజన్ 86వ జయంతి వేడుకలు నక్కన్ దొడ్డి సమీపంలో ఉన్న ఐఓసీలో గురువారం ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఐ ఓ సి కార్యదర్శి ఖలీల్ భాషా, జీ ఏ నజీర్, కృష్ణారావు, రామ్ దినేష్, ఐఓసీ కాంటాక్ట్ కార్మికులు రహంతుల్లా కుమార్ అబ్దుల్లా కరీం బాబా ఫక్రుద్దీన్, ట్రక్ డ్రైవర్లు క్లీనర్లు పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు చిత్రం ఘనవిజయం..

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



(శుభోదయం న్యూస్) బాపట్ల : అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్.జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రాన్ని మొదటి రోజైన గురువారం బాపట్లలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మతో కలిసి జనసేన నాయకులు విన్నకోట సురేష్ తిలకించారు. చిత్రం విడుదల సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూబీ చరిత్ర ఆధారంగా తెరకెక్కిన హరిహర వీరమల్లు చిత్రం ప్రేక్షకులను అలరిస్తోందని చెప్పారు. ఈ చిత్రం అద్భుతమైన విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నటనతో మరోసారి ప్రేక్షకుల హృదయాలు కొల్లగొట్టారని, ఇది కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రమని చెప్పారు.


### బాపట్ల తహసిల్దార్ కార్యాలయంలో

## ముందు ఏసిటీ కేబుల్ ఆపరేటర్ల ధర్నా



(శుభోదయం న్యూస్) బాపట్ల : అధికార పార్టీ అండతో అధికార పార్టీ నాయకుడి అండ దండలతో ఏసిటీ చానల్ పై మరో చానల్ నిర్వహకులు దాడులు చేస్తూ కేబుల్ వైర్లు కట్ చేస్తున్నారంటూ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న ఆపరేటర్లు.


## సహకార మార్కెటింగ్ సొసైటీ ఎరువులు మరియు పిఎసిఎస్ గోదాములను మండల వ్యవసాయ అధికారి ఎం.సంధ్యారాణి తనిఖీ



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలంలోని గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఎరువులు మరియు గోదాములను మండల వ్యవసాయ అధికారి శ్రీమతి. ఎం.సంధ్యారాణి గురువారం తనిఖీ చేశారు. కావున ఎరువులు కావలసిన రైతులు సొసైటీలలో కానీ పట్టణంలో ని ప్రైవేటు ఎరువుల దుకాణాల నుండి ఎరువులను పొందొచ్చని అన్నారు, వ్యాపారులు ఎవరైనా ఎరువులను కృత్రిమ కొరత సృష్టించిన లేక అధిక ధరలకు అమ్మిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. మండలంలోని అందుబాటులో ఎరువుల నిల్వలు యూరియా 520 టన్నులు, డి ఏ పి 310 టన్నులు, కాంప్లెక్స్ 730 టన్నులు, పోటాష్ 107, %యూ% 67 టన్నులు, మొత్తం 1734 మెట్రిక్ టన్నులు ప్రభుత్వం ద్వారా అందుబాటులో ఉంచారు. నానో యూరియా మరియు నానో డి ఏ పి ని రైతులు అన్ని పంటలపై ఉపయోగించవచ్చు పంట పెరుగుదల నాన్యమైన అధిక దిగుబడులకు సహాయపడుతుంది మరియు నెల, నీరు మరియు వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుంది. న్యానో యూరియా ని నీటిలో కరిగే ఎరువులు, సాగరిక మరియు కొన్ని రకాల పురుగు మందులతో కలిపి వాడుకోవచ్చు మరియు నాణ్యమైన అధిక దిగుబడులకు సహాయపడుతుంది. అర లీటరు డి.ఎ.పి మరియు యూరియా ఎకరా మోతాదు సరిపోతుందని తెలియజేసారు.

### పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి గ్రామంలో

## సుపరి పాలన కార్యక్రమం....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలో దమ్మనపల్లి గ్రామంలో బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి గారి ఆదేశాల మేరకు దమ్మనపల్లి గ్రామంలో ఇంటింటా సుపరి పరిపాలన కార్యక్రమంలో పథకాల గురించి తెలుసుకొని అధికారులతో మమేకమై సమస్యను పరిష్కరిస్తూ ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది.

### బద్వేల్ మున్సిపాలిటీ, శివనగర్ లో

## జీరో పావర్టీ- పి4 కార్యక్రమం..




బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్ ): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన జీరో పావర్టీ- పి 4 కార్యక్రమంలో బద్వేల్ మునిసిపల్ కమీషనర్ గారితో కలిసి తెలుగుయువత నియోజక వర్గ ఉపాధ్యక్షులు కర్లకుంట మనోజ్ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రజలు సచివాలయంలో అప్లై చేసుకోవాలి అని కోరడం జరిగింది.వార్డ్ లోని సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సభలో మనోజ్, రంగయ్య, లయం చిన్న , మురళి, నారాయణ, రామయ్య, కాత్రాజ్ , ప్రసాద్ మరియు శివనగర్ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలం జువ్వలదిన్నె ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థులకు గురువారం సనాతనఫౌండేషన్ అధ్యక్షుడు బోద్దుకూరినారాయణరావుఉచితంగానోటుపుస్తకాలను పంపిణీచేయడంజరిగినది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాదానం అన్నిదానాలకన్నా ఎంతో విశిష్టమైన దన్నారు. గ్రామీ ణ ప్రాంత విద్యార్థులలో వున్నసృజనాత్మకతను వెలికితీసిమట్టిలో మాణిక్యాలు లాంటివారుగా తయారై,ఎంతోఉన్నతస్థితికి ఎదగాలని ఆకాంక్షిస్తూ తమవంతుగాఇటువంటిచిరు సహాయాలుతమసంస్థతరఫున చేస్తున్నామనితెలిపారు.పై కార్యక్రమంలోదాతలుపవన్ కుమార్,ఉపాధ్యాయఅధ్యాపక బృందాలుపాల్గొన్నారు

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లా సైదాపురం మండలం లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు అనంతమడుగు పంచాయితీ లింగసముద్రం గ్రామపంచాయతీలో గడపగడపకు "సుపరిపాలన లో తొలి అడుగు" కరపత్రాలు ఆవిష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తిరిగి ప్రజలకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్ర , ఎంపీడీవో రవీంద్రబాబు, ఏపీవో సురేంద్రబాబు, మండల కూటమి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, దిలీప్ నాయుడు, కారణం శ్రీనివాసులు నాయుడు, గిద్దలూరు శ్రీనివాసులు నాయుడు టిడిపి యూత్ నాయకులు ఇదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు తక్షణమే సకల సౌకర్యాలు కల్పించాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎంజీవరత్నం



జంగారెడ్డిగూడెం - డివిజన్ ఇంచార్జ్ -జూలై 24 (శుభోదయం న్యూస్): జంగారెడ్డిగూడెం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసితుల కాలనీలు పర్యటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కమిటీ సభ్యులు పఠాన్ మస్తాన్ అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాల్గొన్నారు పర్యటన అనంతరం నిర్వాసితులు ఇల్లును పరిశీలించి జీవరత్నం మాట్లాడుతూ జాతీయ ప్రాజెక్టు కోసం తమ జీవితాలను త్యాగం చేసిన పోలవరం నిర్వాసితులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డున పడవేశాయని పర్యటన చేసిఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయిస్తున్న ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు పెద్ద ఎత్తున పీఠ వేస్తున్నాయి కానీ ప్రాజెక్టు కోసం ఉన్న ఇల్లును పొలాలను త్యాగం చేసి కట్టుబట్టలతో రోడ్డుపైకి వచ్చిన నిర్వాసితులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రాజెక్టు పునాదులు వేసి 20 సంవత్సరాలు కావస్తున్నా నిర్వాసితుల సమస్యలు పరిష్కరించడంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు మాటలకు పరిమితం అవుతున్నాయి కానీ వాళ్ల బాగోగులు చూడడంలో విఫలమయ్యాయని అన్నారు

నిర్వాసితుల కాలనీలలో నిర్మించిన ఇల్లు నిర్మాణాలు వర్షాలకు కారిపోతున్నాయని, నిర్వాసితుల కాలనీలో మంచినీరు సగ్గుపాయం కరెంటు సదుపాయం లేక నిర్వాసితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇదేనా నిర్వాసితులకు ప్రభుత్వాలు అందించే సంక్షేమం అని ప్రశ్నించారు తక్షణమే ప్రభుత్వం స్పందించి నిర్వాసితుల కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించి వాళ్లకు ఉపాధి చూపించాలని, ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం పదివేల రూపాయలు తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికై పెద్ద ఎత్తున కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అందుగుల ప్రభాకర్ రావు, పీ పోతురాజు పి వీర్రాజు, గట్టియా, పి చంటి, కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దుద్దుకూరులో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం

### పాల్గొన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

### వైసీపీ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మి



జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్ - జూలై 24 (శుభోదయం న్యూస్): మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుట్టాయిగూడెంమండలం లోనిదుద్దుకూరులో పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఇంటి వద్ద బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీకార్యక్రమ సమావేశంలో పాల్గొన్న పోలవరం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి ఇంటికీ వెళ్లి తెలియజేయాలి అని చంద్రబాబు మేనిఫెస్టో రీసైక్లింగ్ కార్యక్రమన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలి అని తెలిపారు. అనంతరం బుట్టాయిగూడెం వైఎస్ఆర్ పార్టీ నూతన కమిటీని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదు బాజీ, మండల పార్టీ అధ్యక్షులు అల్లూరి రత్నాజీ, మాజీ సొసైటీ అధ్యక్షులు ఆరేటి సత్యనారాయణ, చింతలపూడి వెంకటనారాయణ ఎంద్ర రవి కలగర నాని బుట్టాయిగూడెం సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ కోట నాగవరం సర్పంచ్ తెల్లం రామలక్ష్మి మండల కో ఆప్షన్ సభ్యులు సైదు జడ్పిటిసి మొడియం రామ తులసి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్ రావు, సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు బన్నే బుచ్చిరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## గుర్రం జాషువాకు ఘన నివాళి



ఏలూరు, జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): చింతలపూడి మండలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో ది 24.7.2025న తెలుగు శాఖ ఆధ్వర్యంలో కవి కోకిల గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి శ్రీనివాసరావు గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా (సెప్టెంబర్ 28, 1895 – జూలై 24, 1971). సమకాలీన కవిత్వ ఒరవడియైన భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసాడు. తక్కువ కులంగ భావించబడ్డ కులంలో జన్మించినందు వలన అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు జాషువాబీ ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాదాని, జాషువా రచనల గురించి వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ .జె .కె నరేంద్ర కుమార్ మాట్లాడుతూ జాషువా రచనలో గబ్బిలం కావ్యం సర్వోత్తమైనదని వివరించారు. ఐక్యూ.ఎసి.కోఆర్డినేటర్ డా.సయ్యద్ మీర్ హసీం మాట్లాడుతూ కవిత్వం ద్వారా సామాజిక విప్లవానికి బీజం వేసిన నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా అని కొనియాడారు. ఆంగ్ల శాఖధిపతి బి .శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్యాయానికి వ్యతిరేకంగా, దళితుల హక్కుల కోసం ధైర్యంగా నిలబడి రచనలు చేసిన గొప్ప వ్యక్తి అని వివరించారు. తెలుగు అధ్యాపకురాలు డా.బి సరస్వతి మాట్లాడుతూ పద్మభూషణ్, కళా ప్రపూర్ణ, నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా మనందరికీ ఆదర్శమని చెప్పి, వారి జీవిత చరిత్రను కొద్ది మాటల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

### కామవరపుకోట మండలంలో ఉద్యానవన శాఖ

## డైరెక్టర్ కె శ్రీనివాసులు పర్యటన



జంగారెడ్డిగూడెం -డివిజన్ ఇంచార్జ్ - జూలై 24 (శుభోదయం న్యూస్ ): కామవరపుకోట మండలం తడికలపూడి నగర్ కళ్ళచెరువు గ్రామాల్లో కే శ్రీనివాసులు పర్యటించడం జరిగింది ఆ గ్రామాల్లో పండించే పంటలను ఆయన ఈరోజు పరిశీలించారు తడికలపూడి గ్రామంలో పామాయిల్ పంటలో కోకో పంట సాగు అది కూడా సేంద్రియ పద్ధతులలో గోవుల పేడ గోమూత్రం తొట్లతో ఏర్పాటుచేసి వాటిని నిల్వ ఉంచి జీవామృతం తయారుచేసి పంటలకు పిచికారి చేయటం జరుగుతుంది గ్రామాల్లో కొబ్బరి మరియు పామాయిల్ పంటలు మల్టీ క్రాఫింగ్ బహుళ పంట సాగు చేస్తున్న రైతుల తోటలను కలెక్షన్ సెంటర్ సోలార్ కోల్డ్ రూమ్ డ్రైవర్ యూనిట్లును సందర్శించారు రైతులు బహుళపంట సాగు పద్ధతిని అవలంబించాలని అవలంబించడం వలన ఆదాయం పెరుగుతుందని తద్వారా రాష్ట్ర జి వి ఏ కూడా పెరిగే అవకాశం ఉందని తెలిపారు కొబ్బరి మరియు పామాయిల్ లో రైతులు బహులు పంట విధానాన్ని పాటిస్తే మంచి లాభాలు పొందవచ్చు అని అన్నారు రత్నగిరి నగర్ లో కోకో కొబ్బరి మిరియాలు సాగు ఇతర పంటలు కూడా సేంద్రియ ఎరువులు వాడి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా వివిధ రకాల కొత్త కొత్త సుగంధ దవ్యాలు పంటలు కూడా పండించే విధానాలను రైతులందరూ అలవాటు చేసుకోవాలని రైతులకు కొత్త కొత్త పంటలు పండించే విధానాలను రైతులకు అవగాహన కలిగించే విధంగా ప్రైవేటు మరియు ప్రభుత్వ సంస్థలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఎంత పెట్టుబడి పెడితే ఎంత లాభం వస్తుంది ఏ పంట వేస్తే ఎకరానికి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఎలా పొందవచ్చు అనే విషయాలు రైతులకు అవగాహన సదస్సులు వల్ల వ్యవసాయం లో మార్పు చేర్పులు తెలుస్తాయని ఒకరు ఇద్దరు కాకుండా రైతులందరూ కూడా వివిధ రకాల పంటలపై అవగాహన పెంచుకొని సేంద్రియ కృత్రిమంగా తయారు చేసుకున్న ఎరువులు రసాయనాలు వాడుతూ పురుగుమందులను వాడుకుంటా జీవామృతం మరియు సీజన్లో రేటు లేకుండా ఉన్నప్పుడు నిమ్మ అరటి రసాలను జ్యూస్ రూపంలో వివిధ రకాల పంటలకు పిచికారి చేస్తే మంచి ఫలితం ఉంటుందని కూడా రైతులు ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులకు తెలియజేశారు.

## సైబర్ నేరాలు, భద్రత అంశాలపై అవగాహన



ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్) చింతలపూడి. బ్యాంక్ మేనేజర్ లతో సైబర్ నేరాలు, భద్రత అంశాలపై చింతలపూడి ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ఎస్ఐ సతీష్ కుమార్.అవగాహన సమావేశం చింతలపూడి పోలీసుల నిర్వహించినారు. ఈ రోజు, తేదీ 24.07.2025 న, ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు జంగారెడ్డిగూడెం డిఎస్పీ శ్రీ యు. రవిచంద్ర యొక్క ఆదేశాలపై చింతలపూడి సర్కిల్ ఆఫీస్‌లో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి చింతలపూడి ఇన్‌స్పెక్టర్ శ్రీ క్రాంతి కుమార్.ఎస్ఐ శ్రీ సతీష్ కుమార్. నేతృత్వం వహించారు. చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న అన్ని బ్యాంకుల మేనేజర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా, పోలీసు అధికారులు బ్యాంక్ మేనేజర్లకు క్రింది అంశాలపై వివరమైన అవగాహన కల్పించారు: సైబర్ నేరాల పెరుగుదల బ్యాంకింగ్ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటూ జరుగుతున్న ఫిషింగ్, వోయిస్ ఫిషింగ్, ఫేక్ యాప్ లింకుల ద్వారా డబ్బుల మోసం వంటి నేరాలపై అవగాహన. బ్యాంక్ భద్రతపై తీసుకోవలసిన చర్యలు సీసీ కెమెరాలు, అలార్మ్ సిస్టమ్స్, డేటా ప్రొటెక్షన్ మెజర్స్ ఉద్యోగులపై నిఘా తదితర భద్రతా చర్యలపై సూచనలు. ఖాతాదారులకు హెచ్చరికలు ఓటీపీ లు, ఖాతా వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదనే విషయాన్ని ఖాతాదారులకు చెప్పే విధంగా మేనేజర్లు పనిచేయాలని సూచించారు. సంక్షిప్త నివేదికలు / ఫిర్యాదుల పంపిణీ విధానం ఏదైనా అనుమానాస్పద లావాదేవీల పై వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా బ్యాంకు మేనేజర్లకు నేర నిరోధనలో తమ పాత్రపై స్పష్టమైన అవగాహన కలిగి, ప్రజల డిజిటల్ ఆస్తులను కాపాడేందుకు సదుపాయాలు కల్పించేందుకు ఒక దిశగా ముందడుగు పడినట్లు ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు.

### వై ఎన్ ఆర్ ఛారిటీస్ చైర్మన్ యలమంచిలి

## జయప్రకాష్ సేవా కార్యక్రమం



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : విజయవాడ తూర్పు నియోజకవర్గం గాయత్రి నగర్ లో నివాసం ఉంటున్న మాదరబోయిన మల్లేష్, మాదర బోయిన ఉప్పలమ్మ, ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా వై ఎన్ ఆర్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాల గురించి తెలుసుకుని వై ఎన్ ఆర్ ఛారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ ని సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి 15 వేలు రూపాయలు తోపుడు బండిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై ఎన్ ఆర్ స్వచ్ఛంద సంస్థల చైర్మన్ యలమంచిలి ప్రకాష్, కొల్లి రవి, కొల్లి అజయ్, తుమ్మల మల్లికార్జున్, కోగంటి బాలకృష్ణ కొనసాగుతున్నారు.

# 2 కోట్లు మంది మహిళలను వంచన చేయబోతున్న కూటమి ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించండి

గన్నవరం జెడ్పీటీసీ అన్నవరంపు ఎలిజబెత్ రాణి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : సూపర్ సిక్స్‌లో భాగంగా ఆడబిడ్డ నిధి పేరుతో 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారు. 13 నెలలు గడిచినా ఈ హామీని అమలు చేయకుండా వదిలేశారు. ఈ ఒక్క పథకం ద్వారానే కూటమి ప్రభుత్వం ఏకంగా 2 కోట్ల మంది మహిళలను కూటమి ప్రభుత్వం దారుణంగా నయా వంచన చేసిందని రాష్ట్రం లోని మహిళలందరూ కూటమి ప్రభుత్వాన్నీ ప్రశ్నించండి అని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరంపు ఎలిజబెత్ రాణి పిలుపు నిచ్చారు.మంత్రి అచ్చే%శీ%నాయుడు ఈ మధ్య ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ అన్ని హామీలను అమలు చేశామని, ఈ ఒక్క హామీ మాత్రమే మిగిలిపోయిందని ఇది అమలు చేయాలంటే ఆంధ్రా రాష్ట్రన్నీ అమ్మాలనిఅన్నారు ఇది పచ్చి అబద్ధం చెప్పడం సిగ్గుచేటు.ఎన్నికల ముందు సూపర్‌సిక్స్‌లో ఆర్భాటంగా ప్రచారం చేసి రాష్ట్ర మహిళలను వంచన చేయటం కదా అని కూటమి నాయకులను ప్రశ్నించాలని అన్నారు.అలాగే రైతులకు పెట్టుబడి సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో కూడా జిల్లాకే పరిమితం అనే కుట్రా, నిరుద్యోగ భృతి వంటి హామీలు ఏడాది గడిచినా ఇప్పటికీ అమలు చేయలేదు. మూడు గ్యాస్ సిలిండర్ల హామీని ఒక్క సిలిండర్‌కే పరిమితం చేశారు.అమ్మవడి పథకం నేటికి సంపూర్ణంగా అందటం లేదని రోజు బాధితుల ఆవేదన చూస్తున్నాం. ఇంకా మ్యానిఫెస్టోలో ప్రకటించిన 143 హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు. అధికారంలోకి వచ్చాం కాబట్టి ప్రజలతో తమకిక పని లేదన్నట్లు దోసుకు తినటం మొదలు పెట్టారు వీటిని ప్రజలతో ప్రశ్నిస్తారని ప్రధానంగా డైవర్స్ పాలిటిక్స్ కొరకు మాజీ మంత్రి ఆర్‌కె రోజామీద వివాదాస్పద వ్యాఖ్యలను చేయించారు దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి మహిళల మీద దాడులు అత్యాచారాలు జరగని రోజు అంటూ లేదు రక్షణలేకుండాపోయింది.హోంమంత్రి మహిళ అయిన కంట్రోలు చేసే పరిస్థితి కనపడటంలేదు.ఇప్పటి వరకు సంపద సృష్టించలేదు, ఉద్యోగాలు కల్పించలేదు.ప్రజలను మోసపు మాటలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు.ప్రజలందరూ రాజకీయాలతో సంబంధం లేకుండా కూటమి నాయకులను ప్రశ్నించాలని విజ్ఞప్తి చేశారు.

# విజయవాడలో సర్ ఆర్థర్ కాటన్ 126వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన సాగునీటి సంఘాల రాష్ట్ర నేతలు




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గోదావరి, కృష్ణా డెల్టాల రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్ రైతులపాలిట అపర భగీరథుడని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. ఈరోజు ఉదయం సర్ ఆర్థర్ కాటన్ 126వ వర్ధంతి సందర్భంగా విజయవాడ జలవనరుల శాఖ ఆవరణలో ఉన్న కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కఠారి కోటేశ్వరరావు తదితరులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ 1852లో కాటన్ ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఆనకట్టను నిర్మించి ఆ ప్రాంత ప్రజల హృదయాల్లో అపర భగీరదుడుగా మిక్కిలి ఘనకీర్తిని సంపాదించుకున్నారని, దేశ చరిత్రలో తొలిసారిగా కృష్ణా, గోదావరి డెల్టాల వ్యవస్థను కాలువల ద్వారా ఆయకట్టు, డ్రైనేజి పద్దతిలో నిర్మించి మార్గదర్శకులైనారని అన్నారు. 1840 లోనే కృష్ణానదిపై ఆనకట్ట ప్రతిపాదనలను బ్రిటీష్ ప్రభుత్వానికి పంపించి సిఫారసు చేయటమే కాకుండా ధవళేశ్వరం బ్యారేజ్ పూర్తయిన తరువాత కృష్ణానదిపై ఆనకట్టను నిర్మించారన్నారు. అందుకే గోదావరి కృష్ణా డెల్టా ప్రాంత ప్రజలు దేవాలయాలకు వెళ్ళినపుడు మొదటిగా అన్నం పెట్టినవాడే దేవుడిగా భావించి కాటన్ మహాశయుని స్మరించుకోవటం జరుగుతుందన్నారు. నదుల అనుసంధానం ద్వారానే వరదలను అరికట్టి కొరత ఉన్న నదీపరివాహక ప్రాంత ఆయకట్టు రైతులకు సాగునీరు ఇవ్వవచ్చు అనే సర్ ఆర్థర్ కాటన్ ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకుని 2015లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృష్ణా గోదావరి నదులను పట్టిసీమ ద్వారా అనుసంధానం చేసి 2015-2019 వరకు 268 టి.ఎం.సి.లు గోదావరి జలాలను కృష్ణా డెల్టాలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 13 లక్షల ఎకరాల్లో వరిపంటకు సాగునీరు, చేపల చెరువులు, రొయ్యల చెరువులకు నీరు ఇవ్వటం వల్ల రైతులకు 50వేల కోట్లు ఆదాయం రావటమే కాకుండా భారతదేశ జి.డి.పి.లో కృష్ణాజిల్లా 2వ స్థానంలో నిలిచిందన్నారు. కాటన్ మహాశయుని స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి సంకల్పం మేరకు పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకం త్వరగా పూర్తయి రాయలసీమ కరువు ప్రాంతానికి గోదావరి జలాలు అందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# డక్కిలిలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ




వెంకటగిరి, నియోజకవర్గం ఇన్చార్జ్ - విసీ.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం డక్కిలి పంచాయితీలో వైయస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచనలతో గురువారం డక్కిలిలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు చింతల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలు అంటూ చంద్రబాబు చేసిన మోసాలను క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి.. తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పెట్లూరు జగన్మోహన్ రెడ్డి, నర్రావుల వేణు నాయుడు, కోళ్లపూడి వేణు, మురళి, బాబు, బండి రమేష్ రెడ్డి, వెంకటరమణ యాదవ్, రమణయ్య, జానకి రామ్, కోటి, గోపాల్ యాదవ్, డి.వడ్డిపల్లి ఎంపీటీసీ సామాది చెంచయ్య అరుణాచలం, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అడవి ఆవుల వేటగాళ్ల పై అటవీ శాఖ అధికారులు దాడులు..!



వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ - విసీ.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం ఆల్తూరుపాడు బీట్ పరిధిలో అడవి ఆవులను వేటగాళ్లు విద్యుత్ తీగలు తీసి వాటిని చంపడం జరుగుతుంది. అది తెలుసుకున్న ఫారెస్ట్ డిఆర్ఓ ప్రతాప్ రెడ్డి వారి సిబ్బంది తో కలిసి అడవిలో కి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టాగా వేటగాళ్లు తప్పించుకుని వెళ్లిపోగా ఉచ్చులు, తీగలు, విద్యుత్ వైర్లు దొరకడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఫారెస్ట్ డిఆర్ఓ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సమీప గ్రామాలలోని వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నరు. మనం గోమాతగా కొలిచే అడవి ఆవులను కరెంటు తీసి చంపడం చాలా నేరం అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. మరియు సమీప గ్రామాలలోని ప్రజలు తమ బాధ్యతగా తీసుకొని ఇలాంటి పనులు చేస్తున్న వ్యక్తుల గురించి మా అటవీ అధికారులకు తెలియజేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి పొరపాట్లు ఇంకెవరు చేయకుండా చూస్తామని తెలియజేశారు.

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలి

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్ముల సురేష్




జంగారెడ్డిగూడెం - డివిజన్ ఇంచార్జ్ -జులై 24 (శుభోదయం న్యూస్): బుట్టాయిగూడెంలో రామ నరసయ్య భవనంలో ప్రజా సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి కారం రాఘవ అధ్యక్షత వహించగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్ముల సురేష్ రైతు సంఘం నాయకులు నాయకులు తెల్లం రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెల్లం మునేశ్వరరావు రైతు కూలీ సంఘం నాయకులు సముద్రాల సుబ్బారావు ఏఐకేయూఎస్ నాయకులు కట్టం వీరస్వామిలు మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడం కోసం ఆదాని స్మార్ట్ మీటర్లు తీసుకువచ్చారని ప్రభుత్వం ఆ మీటర్లు బిగించాలని చూస్తున్నారని ప్రజలందరూ వాటిని తిరస్కరించాలని అన్నారు వారు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంగా ఉన్నప్పుడు టిడిపి జనసేన పార్టీలు ఈ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారని ట్రూ ఆఫ్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారని కానీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న ప్రజల సంపదైన విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడం కోసం మొదటిగా ఈ స్మార్ట్ మీటర్ల తీసుకువచ్చి సాయంత్రం 6 నుండి రాత్రి పది వరకు విద్యుత్తు వాడకం ఎక్కువ ఉంటుంది గనక ఆ సమయానికి ఎక్కువ రేటు పెంచే విధంగా ఆ మీటర్ల తయారు చేశారని అదేవిధంగా ఇప్పుడు దాకా మనం కడుతున్న బిల్లు కొద్దిగా ఆలస్యమైనా 15 రోజులు గడువుల్లో కట్టుకునే వారమని కానీ ఈ స్మార్ట్ మీటర్ల వలన వెంటనే విద్యుత్ కట్ అయిపోతుందని ఇది దుర్మార్గమైన చర్య అని ప్రజలకు సేవా రంగం ద్వారా అందించవలసిన కరెంటును ప్రభుత్వం వ్యాపార దృక్పథంతో ప్రజలపై చేస్తున్న దాడి అని దీన్ని చిన్న చిన్న పరిశ్రమ అధిపతులు వర్తక వ్యాపారస్తులు గృహ అవసరాలకు వినియోగించేవారు ప్రజలందరూ వ్యతిరేకించాలని అన్నారు అలాగే ట్రూ ఆఫ్ చార్జీల పేరున నేడు ప్రజలపై మరింత భారం వేశారని యూనిట్ కి రెండు మూడు రూపాయలు ఉంటే అదనంగా మూడు రూపాయల యాభై పైసలు ట్రూ అప్ చార్జీల పేరు మీద అన్ని వర్గాల ప్రజలపై భారం వేశారని ఇంతటి భారం గతంలో ఏ ప్రభుత్వం కూడా వేయలేదని విమర్శించారు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు తెలుగుదేశం జనసేన పార్టీలు కరెంటు చార్జీలు పెంపును వ్యతిరేకించాయని ఈ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆనాడు మీటర్ బాక్సులు బద్దలు కొట్టారని కానీ ఇప్పుడు అదే విధానాన్ని అంతకంటే ఘోరంగా అమలు చేస్తున్నారని ఇదే విధానం కొనసాగితే మరో బషీర్బాగ్ ఉద్యమం చంద్రబాబు ఎదుర్కోవలసి వస్తుందని ఇప్పటికైనా స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలని ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమస్యలపై శనివారం నుండి బుట్టాయిగూడెం సంత మిగిలిన పంచాయతీలలో అన్ని గ్రామాలలో ప్రజలను ఉద్యమానికి చైతన్య పరుస్తూ సంతకాల సేకరణ చేయాలని ఆగస్టు ఐదున బుట్టాయిగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది ప్రజాసంఘాలు జరిపే ఆందోళనలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు సిఐటియ నాయకురాలు ముడియం నాగమణి కారం భాస్కర్ పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వెట్టి భారతి పి వై ఎల్ జిల్లా నాయకులు తగరం బాబురావు కెచ్చేల పోతిరెడ్డి పి డి ఎస్ యు నాయకులు బన్నె వినోద్ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కెవి రమణ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు కే ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# నానో ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలి




జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్ -జూలై 24 (శుభోదయం న్యూస్): ఎరువుల సరఫరాపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ కె. వెట్రిసెల్వి. యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు దారిమళ్లిస్తే దుకాణాయజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఎరువుల మ్యానిఫెక్చర్స్, హోల్ సేల్ , రిటైల్ డీలర్లు, వ్యవసాయ, సహకార, మార్క్ ఫెడ్ , డిసిఎంఎస్ తదితర అధికారులతో జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అవసరమైనన్ని ఎరువులను సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎరువుల అక్రమ నిల్వలు, అధిక ధరలకు అమ్మేవారిపై, బ్లాక్ మార్కెట్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎరువుల దుకాణాలు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు వ్యవసాయశాఖ అధికారులతో కూడిన బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అథరైజ్డ్ ఎరువులు, పురుగుమందులు కాకుండా నిషిద్ధ, అనాధికారి ఎరువులు, పురుగుమందులు దుకాణాల్లో నిల్వచేసేందుకు ఎంతమాత్రం వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాకు నిర్దేశించిన ఎరువులను దారిమళ్లించేందుకు ఎంతమాత్రం వీలులేదని ఈవిషయంపై ప్రత్యేక నిఘా ఉంటుందున్నారు. రైతుల అవసరాలకు ఎరువులు విక్రయించే సమయంలో సంబంధిత పత్రాలు పరిశీలించి బయోమెట్రిక్ ద్వారా విక్రయించాలన్నారు. ఎరువుల మూమెంట్ ప్లాన్ ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పరిమితికి మించి ఎరువుల వినియోగం వల్ల తలెత్తే సమస్యలపై రైతులకు అవగాహన పరచాలన్నారు. నానో ఎరువులతో సమగ్ర పోషక యాజమాన్యంపై రైతులను చైతన్యపరిచి నానో ఎరువులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో పెద్దఎత్తున డ్రోన్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వాటిని ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్ లో ఎరువుల కొరతలేకుండా రైతులకు సకాలంలో ఎరువులు అందించే సామాజిక బాధ్యత డీలర్లపై ఉందన్నారు. ఆక్వా కల్చర్ కు యూరియా తదితర ఎరువులు సరఫరా కాకుండా నియంత్రించాలన్నారు. రానున్న నవంబరు వరకు ఆయా మాసాలకు అనుగుణంగా ఎరువుల సరఫరాను చేసేందుకు అవసరమైన నెలవారీ ప్రణాళికను అమలు చేయాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందుల నిల్వలను తెలియజేసే రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. వాటిని మండల వ్యవసాయశాఖ అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఈక్రాఫ్ నమోదు, బయోమెట్రిక్ ఆదారంగా ఎరువులను రైతులకు అందించాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎరువులు అందించాలన్నారు. సమావేశంలో ఏలూరు ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, మార్క్ ఫెడ్ డిఎం ప్రసాద్ గుప్తా, డిసిఓ శ్రీనివాస్, పలువురు ఎరువుల మ్యానిఫెక్చర్స్, హోల్ సేల్ , రిటైల్ డీలర్లు, డిసిఎంఎస్, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం పై రైతు సేవ కేంద్రం సిబ్బందికి శిక్షణ తరగతులు

## శిక్షణ తరగతులు ప్రారంభించిన ఏడిఏ వెంకటరమణ



త్రిపురాంతకం, మండల రిపోర్టర్ - గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్ ): త్రిపురాంతకం మండలంలోని త్రిపురాంతకం రైతు సేవ కేంద్రంలో త్రిపురాంతకం మరియు దోర్నాల మండలం రైతు సేవ కేంద్రం సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం పైన మూడు రోజుల పాటు శిక్షణ తరగతులులో భాగంగా మొదటి రోజు శిక్షణ తరగతులు ప్రారంభించారు. శిక్షణ తరగతులు మొదటిగా ప్రార్థన గీతంతో మొదలు చేసుకుని మొదటగా రైతు సేవ కేంద్రం సిబ్బందితో ప్రకృతి వ్యవసాయం పరీక్ష నిర్వహించి వారికి ప్రకృతి వ్యవసాయంపైన ఎంత అవగాహన అనేది తెలుసుకోవడం జరిగింది. ఏడిఏ వెంకటరమణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ప్రాముఖ్యమైనది పిఎండిఎస్ వేయడం వలన భూమి అనేది ఎన్నో పోషకాలతో సారవంతమై ఒక మొక్క కిరణ జన్య సంయోజక క్రియ ద్వారా మొక్క అనేది 40 శాతం కాండం తీసుకుంటుంది 30 శాతం వేర్లు తీసుకుంటాయి మిగిలిన 30 శాతం అనేది వేర్ల ద్వారా భూమిలోకి పోషకాలను విసర్జిస్తాయనీ తద్వారా భూమిలో పోషకాలు ఉత్పత్తి అవుతాయి.సైన్స్ పరంగా కూడా స్పష్టంగా తెలియపరిచారు.ప్రధాన పంట చుట్టూ వేసేటువంటి బోర్డర్ క్రాప్స్ గురించి ఎర్ర పంటల గురించి చెప్పడం జరిగింది.పిడిఎంఎస్ వేయడం వలన భూమిలో సారవంతం పెరిగి ఎరువులు,పురుగుల మందులు వాడకం తగ్గుతాయి అదేవిధంగా పంటలో మిత్ర పురుగులు పెరిగి శత్రువు పురుగులు శాతం తగ్గుతాయి వీటివల్ల పంటకి మంచి లాభాలు వస్తాయి.సార్వత్రిక సూత్రాలలో ఉన్న 365 రోజులు పంటలు వేస్తూ పంట వైవిధ్య ప్రతి సూత్రం గురించి చెప్పడం జరిగింది. అంతర పంటలు వేసే విధానం గురించి అంతర పంటలు వల్ల వచ్చే లాభాల గురించి మేడం చెప్పడం జరిగింది ప్రతి గ్రామీణ వ్యవసాయ సహాయకులు పరిధిలో రైతులతో వేపించాలి అదేవిధంగా గ్రామీణ వ్యవసాయ సహాయకులుల కూడా వేయాలి అని చెప్పడం జరిగింది. ఎం.టి మద్దయ్యా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని మహిళా సంఘాల ద్వారా ఎలా తీసుకోనే విధానం గురించి వివరించడం జరిగింది. ఇలా వెళ్ళడం వలన ప్రకృతి వ్యవసాయం గురించి రైతులందరికీ తొందరగా చేరడం జరుగుతుందని తెలిపారు.డి ఆనందరావు గ్రామసంఘాలలో ఉన్న సప్త సూత్రాలు గురించి వివరించడం జరిగింది.కె. బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ఉన్నటువంటి సైన్స్ గురించి వివరించడం జరిగింది, సైన్స్ బిహాండ్ నేచురల్ ఫామింగ్ వాటి యొక్క అవగాహన తెలపడం జరిగింది. అలవల వెంకట్ రెడ్డి తన పొలంలో వేసినటువంటి ఏటీఎం కూరగాయల మోడల్ గురించి అదే విధంగా వారి పొలములో వేసినటువంటి ఏగ్రేడ్ మోడల్ గురించి వారి మాటలలో వారి అనుభవాలను అందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వెంకటరమణ ఏవోలు సంగమేశ్వర్ రెడ్డి జవహర్ నాయక్ మరియు కే.బ్రహ్మయ్య మద్దయ్య రైతు సేవ కేంద్రం సిబ్బంది గ్రామీణ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు.



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం దోర్నాల్లో ప్రేమ సాయి దివ్య మందిరంలో గురువారం సాయిబాబాకు దోర్నాల గ్రామ వాస్తవ్యులు సిహెచ్ కాశయ్య ధర్మపత్ని వెంకటరమణ, జడ్డ గురవయ్య ధర్మపత్ని దానమ్మ లు స్వామికి వస్త్రా%శీ% సమర్పించి ఘనంగా అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా స్వామికి రాందాస్ నాయక్ ధర్మపత్ని సరోజినీ లు పూల దండలు సమర్పించారు.దోర్నాల ప్రేమ సాయి మందిరమునకు వచ్చిన భక్తులందరికీ సత్తి శ్రీనాగ వెంకట సత్యనారాయణ రెడ్డి ధర్మపత్ని నాగజ్యోతిలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రావి క్రింది కోటేశ్వరరావు, గౌరవ సలహాదారులు రవీంద్ర సాయి బొగ్గరపు రమేష్ టి వెంకటేశ్వర్లు ప్రెసిడెంట్ మేడ లక్ష్మీ ప్రసన్న వైస్ ప్రెసిడెంట్ ఎం మల్లికార్జునరావు బొగ్గరపు చంద్రశేఖర్ సంక ప్రసన్న యక్కలి లక్ష్మి సెక్రెటరీ ఒంటేరు వెంకటరమణ పెరుమళ్ళ నాగేంద్రబాబు బొచ్చు శివశంకర్ రెడ్డి అన్న ఆదిలక్ష్మి యక్కలి ఉమామహేశ్వరి ట్రెజరర్ పెరుమళ్ళ రామారావు కో ట్రెజరర్ నుసులపల్లి నారాయణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 26న కీ"శే" ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతం చేద్దాం



ఎరిక్షన్ బాబు దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ నెల 26న శనివారం ఉదయం 9 గంటలకు దోర్నాల పట్టణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి, డోలా శ్రీ బాలవీరాజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, కందుల నారాయణ రెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, బివి ఎన్ విజయ్ కుమార్, ఏలూరి సాంబశివ రావు, మద్దులూరి మాలకొండయ్య, దర్శి టీడీపీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, అగ్రికల్చర్, మైనింగ్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి మరియు ముఖ్య నేతలు పాల్గొంటారు. కావున యర్రగొండపాలెం నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఖని ప్రభుత్వ ఆసుపత్రి లో ఘనంగా కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు

బి ఆర్ ఎస్ యూత్ నాయకులు పల్లె రమేష్ నేతృత్వంలో



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కోలేటి దామోదర్ అన్న ఆదేశానుసారం కోలేటి ఫౌండేషన్




ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వర్యులు కేటి రామన్న గారి పుట్టినరోజు సందర్భంగా గోదావరిఖని జనరల్ హాస్పిటల్ లో బి ఆర్ ఎస్ యూత్ లీడర్ పల్లె రమేష్ నేతృత్వంలో పేషెంట్లకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమన్, సాయి సూరజ్, అంజి, సాగర్,సాయి ప్రకాష్, చరణ్, సాజీద్, అజయ్ సిద్ధూ, కార్తీక్, పవన్, దినేష్, బాలాజీ, సాత్విక్, రిషి, శివ, అఖిల్, ప్రభాకర్, చందు, హేమంత్, శీను, నరేష్ పాల్గొనడం జరిగింది.

## రామగుండం నగరం లో కాలుష్య నివారణకు
# మొక్కల పెంపకమే పరిష్కారం

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్




రామగుండం మండలం, రిపోర్టర్– తిరుపతి, (శుభోదయం న్యూస్): నగరంలో కాలుష్య నివారణకు మొక్కల పెంపకమే పరిష్కారమని రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ . రాజ్ ఠాకూర్ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం గోదావరి ఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చంద్ర శేఖర్ నగర్ లో చెత్త జమయ్యే ప్రాంతాలను పరి శుభ్రం చేసి ముగ్గులు వేసి పరిసర ప్రాంతాల ప్రజలకు బయట చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని అవగాహన కల్పించారు. హనుమాన్ నగర్ లోనూ ఇంటింటికీ తిరుగుతూ తడి చెత్త ,పొడి చెత్త వేరు చేయడం , చెత్త రీ సైకిలింగ్ పై అవగాహన కల్పించారు. మల్లిఖార్జున్ నగర్ లో పెద్ద కాలువ లో పూడిక తొలగించే పనులు చేపట్టారు. కె సి ఆర్ కాలనీ లో పిచ్చి చెట్లు , తుప్పలు తొలగించారు .వేర్వేరుగా నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డి ఇ. షాభాజ్ , ఎ ఇ తేజస్విని , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ , అధ్యాపకులు మంథని శ్రీనివాస్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, మెప్మా సి ఓ ఊర్మిళ , వార్డు అధికారులు , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శశిధర్ గౌడ్ ను పరామర్శించిన కేటీఆర్





పటాన్చెరు, (శుభోదయం న్యూస్): రేవంత్ రెడ్డి సర్కార్ అక్రమ కేసులో ఇటీవల అరెస్టై జైలు నుండి విడుదలైన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు శశిధర్ గౌడ్ ని కేటీఆర్ పరామర్శించారు. అనంతరం తన ఇంట్లో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నరు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ,శశిధర్ గౌడ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

# సిబిఐటీలో ఘనంగా ఆదాయపు పన్ను దినోత్సవం




హైదరాబాద్, శుభోదయం న్యూస్: చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , హైదరాబాద్, ఆదాయపు పన్ను శాఖ, భారత ప్రభుత్వంతో సంయుక్తంగా ఆదాయపు పన్ను దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒక ప్రత్యేక అవుట్‌రిచ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. దేశ అభివృద్ధిలో పన్నుల ప్రాధాన్యత, పౌర బాధ్యతలపై అధ్యాపకులు మరియు విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమంలో ఆదాయపు పన్ను శాఖకు చెందిన ప్రముఖ అధికారులు శ్రీ కుమార్ సౌరభ్ గారు (ఉప సంచాలకులు), శ్రీ రామానందన్ గారు (సహాయ సంచాలకులు), శ్రీ కృష్ణ మోహన్ గారు (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ – ఆదాయపు పన్ను అధికారి), శ్రీ మదన్ మోహన్ గారు మరియు శ్రీ ఉమేష్ జెనా గారు (ఇన్‌స్పెక్టర్లు – ఆదాయపు పన్ను) పాల్గొన్నారు. వేదికపై మాట్లాడిన శ్రీ కుమార్ సౌరభ్ గారు, పన్ను చట్టాలపై అవగాహన పెంపొందించడం ద్వారా పన్ను చెల్లింపుల విషయంలో అనుసరణాత్మక సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. “ప్రతి రూపాయి పన్ను రూపంలో చెల్లించబడితే, అది దేశ నిర్మాణంలో కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడుతుంది. పన్ను అనేది భారం కాదు అది బలమైన భారత్‌కు చేసే దోహదం” అని పేర్కొన్నారు. విద్యార్థులు ఆర్థికంగా పౌరులుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీ రామానందన్ గారు మాట్లాడుతూ, భారత పన్ను విధానంలో చోటుచేసుకున్న అభివృద్ధి, ముఖ్యంగా డిజిటల్ ఫైలింగ్, సరళీకరణ ప్రక్రియల దిశగా జరిగిన మార్పులపై వివరించారు. సాంకేతికత ద్వారా ఎలా పారదర్శకత, అనుసరణ సామర్థ్యం పెరిగాయో అనుభవాల ఆధారంగా వివరించారు. పబ్లిక్ ఫైనాన్స్ మరియు సివిల్ సర్వీసుల్లో అవకాశాలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని కూడా సూచించారు. సిబిఐటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు గారు మాట్లాడుతూ, “ఆర్థిక సాక్షరత మరియు పౌర బాధ్యతలు కూడా సాంకేతిక విద్యకు సమానంగా అవసరమైందే. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం,” అని అన్నారు. ఆదాయపు పన్ను శాఖ విద్యా సంస్థలతో భాగస్వామ్యం చేయడం సంతోషకరమని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని సిబిఐటి బృందం విజయవంతంగా సమన్వయం చేసింది. విద్యార్థులు క్విజ్‌లు, మరియు ఇంటరాక్టివ్ సెషన్లు లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తండ్రి లేని పేద విద్యార్థినికి చదువు పరంగా సహకారం



పొదిలి, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా ఈ రోజు పొదిలి పట్టణంకి వచ్చిన “రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు” దేవలూటి శంకర్ కి పొదిలి పట్టణానికి చెందిన “కాకర్ల సౌజన్య” తను ప్రభుత్వ ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు అన్ని తరగతుల్లో మంచి ప్రతిభ 946 మార్కులు, మెరిట్ %రి% కనబరిచానని ఇప్పుడూ ఇంజనీరింగ్ కళాశాలలో జాయిన్ అయినానని నాకు ఉన్నత చదువుల పరంగా మంచి గైడెన్స్ ఇవ్వాలని, మీ సహాయ, సహకారాలు అందించాలని అధ్యక్షులు శంకర్ నీ కోరడం జరిగింది, సౌజన్య వారి అమ్మ గారితో వచ్చి తన చదువుకు సంబంధించిన జిరాక్స్ ప్రతులు కాపీలను అందజేయడం జరిగింది. సౌజన్య విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించిన అధ్యక్షులు శంకర్ మంచి ఉచిత గైడెన్స్ తో పాటు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు ప్రిపరేషన్ కి సన్నద్ధం కావడానికి తన సహాయ, సహకారాలు అందిస్తానని విద్యార్థిని సౌజన్య కి మాట ఇచ్చారు

# ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ కేటీఆర్ జన్మదిన వేడుకలు

దేశంలోనే అత్యంత ప్రతిభావంతులైన యంగ్ లీడర్ కేటీఆర్

రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్






గోదావరిఖని టౌన్, రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్): దేశంలోనే అత్యంత ప్రతిభా వంతులైన యంగ్ లీడర్ కేటీఆర్. వారి జన్మదినం అందరికి పండగ రోజుని వారి అడుగుజాడల్లో వారు చూపిన బాటలో ముందుకు సాగుతున్నమని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదినం కన్నుల పండుగ గా నిర్వహించారు. కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా సఫాయి కార్మికులకు చేయుత అందించారు. గాంధీ పౌండేషన్ ద్వారా కిడ్నీ వ్యాధి బాధితులకు అర్ధిక సహాయం అందించారు. జయ దుర్గ దేవి ఆలయం లో పూజ కార్యక్రమం మ్మొక్కలు నాటారు. మెడికల్ కళాశాల లో పండ్లు పంపిణితో పాటు విజయమ్మ పౌండేషన్ ఈశ్వర కృప ఆశ్రమంలో అన్న దానం చేశారు. ఈ సందర్భంగా రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగంలో దేశంలో అగ్రగామిగా నిలిపిన ఘనత కేటీఆర్ గారి దన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలుస్తూ మళ్ళీ అధికారం వైపు అడుగులు వేస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో లేకున్నా అధికార పార్టీ నాయకుల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను అరికట్టడానికి కేటీఆర్ అండగా నిలవడం జరుగుతుందనీ తెలిపారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నకాలంలో గిఫ్ట్ ఏ స్మైల్ పేరిట రామగుండం నియోజకవర్గం లో పదుల సంఖ్యలో పేదలకు ఇండ్లను నిర్మించి అందించడం జరిగిందన్నారు. నేడు అధికారంలో లేకున్నా గిఫ్ట్ ఏ స్మైల్ పేరిట కేటీఆర్ జన్మదినం రోజున రామగుండం నియోజకవర్గంలో పేదలకు సహాయం చేయడం, అన్నదాన కార్యక్రమాలు, మొక్కలను నాటడం లాంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వెల్లడించారు. కేటీఆర్ గారు ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకుంటూ, రానున్న రోజుల్లో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, జనగామ కవిత సరోజినీ, పాముకుంట్ల భాస్కర్, గోపు ఐలయ్య యాదవ్, మెతుకు దేవరాజు, మారుతి, దొమ్మేటి వాసు, నీరటి శ్రీనివాస్, గుర్రం పద్మ, కనకలక్ష్మీ, ఆరే లక్ష్మి ,పర్లపల్లి రవి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జిట్టవేన ప్రశాంత్, నూనె కొమురయ్య, రత్నాకర్, శ్రావణ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో నిజంగా పేదరికం తగ్గిందా..?



కేంద్రంలో మోడీ అధికారం చేపట్టి పదకొండేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, పేదరికం తగ్గిందని, జీడీపీ పెరిగిందని బీజేపీ నేతలు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. వాస్తవాలు మాత్రం మరోలా వున్నాయి. బీజేపీ చెబు తున్న అభివృద్ధి ఎలా ఉందో ప్రతి ఏడాది ఫోర్బ్స్ విడుదల చేస్తున్న నివేదిక చూస్తే తెలిసిపోతుంది. ఈ నివేదిక ప్రకారం మన దేశంలో 2014 లో 70 మంది బిలియనీర్లు ఉంటే, 2025 నాటికి మూడు రెట్లు పెరిగి 205 మంది అయ్యారు. వీరి సంపద 206 బిలియన్ డాలర్ల నుండి 941 బిలియన్ డాలర్లకు (రూ.15.60 లక్షల కోట్ల నుండి రూ.78 లక్షల కోట్లు) పెరిగింది. దేశ జీడీపీ రెండు రెట్లు పెరిగితే, వీరి సంపద నాలుగు రెట్లు పెరిగింది. మిలియనీర్లు 2.5 లక్షల మంది నుండి 7.96 లక్షలకు పెరిగారు. పన్నుల మినహాయింపు, బ్యాంకు రుణాల రద్దు తదితర రూపాల్లో దోచిపెట్టడం మూలంగా వీరి సంపద ఒకేసారి పెరిగిపోయింది. దేశ సంపద ఒక్కశాతం మంది దగ్గర 51 శాతం పోగుబడి మిగిలిన 99శాతం మంది దివాలా తీశారు. ఇదే బీజేపీ ప్రభుత్వం చెబుతున్న అభివృద్ధి. కార్పొరేట్ల అభివృద్ధి.ప్రజలది కాదు.

## పేదరికం తగ్గిందా?

నిన్నగాక మొన్న ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో పేదరికం 5.3 శాతానికి తగ్గింది. మరోవైపు సరైన తిండి లేక 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నారని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. పేదరికం తగ్గితే, తిండి లేనివారు ఎలా పెరిగారు? అత్యంత పేదరిక దేశాల్లో రోజుకు 2.15 డాలర్లు (రూ.179.30) లోపు ఆదాయం వచ్చిన వారు పేదలు. మనలాంటి దేశాల్లో రోజుకు 3.15 డాలర్లు (రూ.262) ఆదాయం లేనివారు పేదలు. ఇది ప్రపంచ బ్యాంకు లెక్క. భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు రూ.137, పట్టణాల్లో రూ.233 మాత్రమే సంపాదిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం చేసిన గృహ వినియోగదారుల సర్వే (హెచ్.సి.పి.ఎస్) తేల్చింది. అత్యంత పేద దేశాల్లో కన్నా మన దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారి సంపాదన తక్కువ. ఈ లెక్కన గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 61 శాతం మంది పేదలే. పట్టణాల్లో 3.15 డాలర్లు కన్నా తక్కువ సంపాదిస్తున్న వారందరూ పేదలే. కాబట్టి పేదరికం తగ్గిందని ప్రపంచ బ్యాంకు చెప్పిన లెక్క తప్పు. పేదరికం మూలంగా 52.6 శాతం మంది బాలలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం వంటి ఏదో ఒక రకమైన సమస్యతో బాధ పడుతున్నారని కుటుంబ ఆరోగ్య సర్వే చెప్పింది. 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో ఉన్నారని ఇప్పుడు గణాంక శాఖ చెప్పింది. అందుకే కేంద్ర ప్రభుత్వం పౌర సరఫరాల ద్వారా 81.30 కోట్ల మందికి 2028 వరకు ఉచితంగా ఐదు కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. ఈ 11 ఏళ్లలో కార్మికుల వేతనాలు 0.1 నుండి 1.1 శాతం మధ్య పెరిగాయి. అది కూడా గ్రామీణ ప్రాంతాల్లోనే. నిత్యవసరాల ధరలు మాత్రం 63 శాతం, విద్య, వైద్యం, ఇతర ధరలు 180 శాతం పెరిగాయని వినియోగదారుల ధరల సూచిక చెప్పింది. ఈ పదకొండేళ్లలో కార్మికుల వేతనాలు పెరగలేదు. నిజవేతనాలు తగ్గాయి. ధరలు పెరిగాయి. మరి పేదరికం ఎలా తగ్గింది? ఈ వాస్తవాలను వదిలేసి నిటి ఆయోగ్ పేదరికం తగ్గిం దని చెప్పింది. దానినే ప్రపంచబ్యాంకు వల్లె వేసింది. పైవాస్తవాలను పరిగణించకుండా పేదరికం తగ్గిందని ప్రచారం చేయడం మోడీ ప్రభుత్వం ఆడుతున్న మరో పెద్ద అబద్ధం.

## నిరుద్యోగ యువతకు ద్రోహం

2014 నుంచి 2022 మధ్య కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు 22.03 కోట్ల మంది నిరుద్యోగులు (యు.పి.ఎస్.సి, ఐ.బి.పి.ఎస్ వంటి సంస్థలు ప్రకటించిన ఖాళీ పోస్టులకు) దరఖాస్తు చేశారు. వారిలో 7,22,311 (కేవలం 0.3 శాతం) మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఖాళీ పోస్టులే 9.64 లక్షలు. అంటే 11 సంవత్సరాలలో ఇచ్చిన ఉద్యోగాల కన్నా నింపకుండా మిగుల్చుకున్న ఉద్యోగాలే ఎక్కువ. పహల్గాం సమయంలో అవసరమైన సైనికులు మన దగ్గర లేరని, లక్ష పోస్టులు ఖాళీగా ఉన్నాయని మాజీ సైనిక అధికారులు ఆందోళన చెందిన విషయం మనకు తెలుసు. రైల్వేలో 3.5 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐఐటి, ఐఐఎం, ఐఐఐటి, ఎన్ఐటి వంటి ప్రసిద్ధ విద్యాసంస్థల్లో 56.18 శాతం బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల్లో 2014లో 17.3 లక్షల ఉద్యోగులు ఉంటే 2024 నాటికి 14.6 లక్షలకు కుందించబడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో లక్షల్లో పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయకుండా యువతను మోడీ ప్రభుత్వం మోసం చేస్తున్నది.

# పశ్చిమాసియా పరిణామాలు - అసలు దోషి అమెరికానే!





అమెరికా, కొన్ని నాటో దేశాల అండదండలతో పాలస్తీనాలోని గాజాతో సహా అన్ని ముఖ్య ప్రాంతాలపైన గత ఇరవై నెలలుగా ఇజ్రాయిల్ అత్యంత ఘోరమైన మారణకాండను సాగిస్తోంది. హమాస్ తమ దేశంపై చేసిన దాడిని సాకుగా ఇజ్రాయిల్ చూపుతోంది. హమాస్ జరిపిన అమానుష దాడిని ఆనాడు ప్రపంచం మొత్తం ఖండించింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదానికి ప్రతీకగా మారిపోయాడు. ఆయన అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరి పట్ల స్వంత దేశంలోనే తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఇప్పటికే సుమారు 59వేల మందికి పైగా పాలస్తీనా పౌరులు మరణిం చారు. వీరిలో వేలాదిమంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మా నాలను ఇజ్రాయిల్ ఏ మాత్రం లెక్క చేయకుండా పాలస్తీనాలోని నివాసిత ప్రాంతాలపైన బాంబులు కుమ్మరిస్తోంది. కానీ, ప్రపంచ ప్రజానీకం పాలస్తీనాకు పెద్దఎత్తున తమ సంఘీభావం తెలిపింది. ఎన్నో ప్రాంతాల్లో యూనివర్సిటీ విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణ అణచివేతను గట్టిగా నిరసించారు. పశ్చిమాసియాలోని ఇటీవలి పరిణామాలు ప్రపంచ దేశాలకు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటి వెనుక అమెరికా పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లెబనాన్, సిరియా దేశాలపై విమాన దాడులతో ఇజ్రాయిల్ విరుచుకుపడింది. యెమెన్ దేశంలోని ఓడ రేవులు, విద్యుత్ ప్లాంట్ల పైన దాడులు చేసింది. అమెరికాతో అంటకాగుతూ ఇజ్రాయిల్ పేట్రేగిపోతోంది. ప్రపంచ దేశాలకు ప్రజాస్వామ్యం గురించి, మానవ హక్కుల గురించి నీతిసూత్రాలు వల్లించే అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న ఘోరమైన ఊచకోతను ఏ విధంగానూ కట్టడిచేయకపోగా, పాలస్తీనా అమాన వీయ దాడులకు అన్ని విధాలా సహాయపడుతోంది. ఇజ్రాయిల్ కు ఆర్థిక వనరులను సమకూరుస్తూ, యుద్ధ సామగ్రిని అమ్ము తోంది. ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య జరిగిన యుద్ధ ప్రభావం అనేక దేశాలపై పడింది. ఒకపక్క అణుశక్తిని కలిగి ఉన్న అమెరికా, ఇజ్రాయిల్ వంటి దేశాలు మరో ప్రక్క ఇరాన్ మాత్రం అణు బాంబులను తయారు చేయ డానికి వీల్లేదని నీతులు వల్లించడం పెద్ద విచిత్రంగా ఉంది. ఐక్యరాజ్య సమితిలో తనకున్న వీటో అధికారాన్ని సైతం అమెరికా ఇప్పటికే పలు దఫాలు దుర్వినియోగం చేసింది.ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా అనుసరిస్తున్న దుందుడుకు వైఖరే ముఖ్య కారణం. ప్రపంచ శాంతికి ప్రధమ శత్రువు, పెద్ద అవరోధం అమెరికానే. తమ దేశ రక్షణ రంగ వ్యాపారం కోసం, లాభాపేక్షతో వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలు సఅష్టించి అమెరికా ఆయుధాలు అమ్ముకుంటోంది. రష్యా నుండి ఉత్పత్తులు కొనుగోలు చేస్తే 500 శాతం సుంకాలు విధిస్తామని, బ్రిక్స్ దేశాలపై పది శాతం అదనపు టారిఫ్ విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. జి7, షాంఘై, బ్రిక్స్, నాటో వం టివి ఎన్ని కూటములున్నా, అంతర్జాతీయ సదస్సులు అనేకం జరుగుతున్నా ఇజ్రాయిల్‌ను ఒంటరిపాలు చేయడంలో విఫలమ య్యాయి. ప్రపం చానికి ఎటువంటి చక్రవర్తి అవసరం లేదని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా నిర్మొహమా టంగా ప్రకటించడంఒక పెద్ద ఉపశమనంగా భావించాలి. అమెరికా ఆధిపత్యానికి ధీటుగా ప్రపంచం ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నదని ఆయన విస్పష్టంగా ప్రకటించాడు. గత దశాబ్ద కాలంగా మన దేశ ప్రభుత్వం అనుసరి స్తున్న విదేశాంగ విధానం అస్తవ్యస్తంగా మారింది. పాలస్తీనా విషయంలో ఈ వాస్తవం చాలా స్పష్టంగా బహిర్గతమైంది. భారత్ ఎల్లప్పుడూ శాంతి, సామరస్యం వైపు గట్టిగా నిలబడిన చరిత్రను కలిగి ఉంది. అమెరికా, ఇజ్రాయిల్ జోడీ అవలంబిస్తున్న ఆధిపత్య, అరాచక ధోరణులను ఎప్పటికప్పుడు అడ్డుకోవ డంలో మన దేశం వెనుకబడింది. ఇది ఉద్దేశ పూర్వకంగా తీసుకున్న వైఖరి గానే భావించాలి. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మానాల సందర్భాల్లో మన దేశం పాలస్తీనాకు అండగా నిలబడ లేదు. ఎన్నో దశాబ్దాలుగా మనం అనుసరించిన సాంప్రదా యక విదేశీ విధానాన్ని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పక్కన పడేసి, అమెరికా కనుసన్నల్లో నడవడం వల్ల మన దేశ గౌరవ, ప్రతిష్టకు భంగం వాటిల్లింది. ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా చేసిన సైనిక దాడిని కూడ మన ప్రభుత్వం ఖండించలేదు. గతంలో ప్రధానమంత్రిగా వాజ పేయి నేతృత్వంలోనున్న ప్రభుత్వం కూడా పాలస్తీనా విష యంలో ఈ విధమైన దుస్సాహస వైఖరిని తీసుకో లేదు. ఐక్యరాజ్యసమితి తీర్మానాల ప్రకారం పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించి, ఆ దేశం ఏర్పాటుకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలి. అందుకు భారత్ తగిన ప్రయత్నం చేయాలి. పాలస్తీనాను అన్నివిధాలా ఆదుకో వాలి. మానవతా సహాయం అందించాలి. వీటితో పాటు పశ్చి మాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేయాలి. అమెరికాకు వంత పాడే పద్ధతులను భారత్ ఇప్పటికైనా విడనాడాలి.

## సింగపూర్ టూర్‌పై సీఎం కీలక వ్యాఖ్యలు..



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో తన సింగపూర్ పర్యటనపై కీలక వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కేబినెట్ సమావేశంలో సింగపూర్ టూర్‌పై స్పందించిన సీఎం.. గత ప్రభుత్వం హయాంలో సింగపూర్‌పై దుష్ప్రచారం చేశారు.. సింగపూర్ మంత్రులపై తప్పుడు ఆరోపణలు చేశారు.. అయితే, మళ్లీ సింగపూర్ తో సంబంధాలు పునరుద్ధరణ కోసం ఈ టూర్ ఉపయోగపడుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. అమరావతి నిర్మాణంలో సింగపూర్ భాగస్వామ్యం అవుతుందని వెల్లడించారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..కాగా, నవ్యాంధ్రప్రదేశ్ సీఎంగా రెండోసారి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికార హోదాలో తొలిసారి సింగపూర్ కు పర్యటనకు సిద్ధం అయ్యారు చంద్రబాబు.. రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు ఆహ్వానించడంతోపాటు రాజధాని అమరావతిని సింగపూర్ తరహాలో ఆవిష్కరించాలనే ఆయన అభిమతానికి అనుగుణంగా ఈ పర్యటన కొనసాగుతుందంటున్నారు.. ఐదు రోజుల పర్యటనలో భాగంగా ఈ నెల 27న వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ డిజిటల్ క్యాంపస్ వద్ద ప్రవాసాంధ్రులతో సమావేశం కాబోతున్నారు ఏపీ సీఎం.. విదేశీ పెట్టుబడులు, అమరావతి నిర్మాణం గురించి ప్రవాసీయులకు వివరించనున్నారు. సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులు నారాయణ, లోకేష్, టీజీ భరత్ ఈ సమావేశంలో పాల్గొనున్నారు.

## ఇంటర్ పరీక్షల్లో పెను మార్పులు.?
## భాషా సబ్జెక్టులకు కూడా ఇంటర్నల్ మార్కులు.!





**హైదరాబాద్, :** తెలంగాణ ఇంటర్ బోర్డు ఇంటర్మీడియట్ విద్యలో పలు మార్పులను ప్రతిపాదించింది. ఆర్ట్స్ గ్రూప్‌లతో పాటు భాషా సబ్జెక్టుల్లో కూడా ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టాలని బోర్డు భావిస్తోంది. మొత్తం 100 మార్కుల్లో 20 మార్కులను ప్రాజెక్టులు లేదా అసైన్‌మెంట్‌ల రూపంలో ఇంటర్నల్‌గా కేటాయించి, మిగతా 80 మార్కులకు రాత పరీక్ష నిర్వహించాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రభుత్వం ఆమోదం ఇస్తే, సైన్స్ గ్రూప్‌లతో పాటు ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులకు కూడా 20 మార్కుల ప్రాజెక్ట్ వర్క్ తప్పనిసరి కానుంది. ఇప్పటికే 2023-24 విద్యాసంవత్సరం నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ సబ్జెక్టులో 20 మార్కుల ప్రాక్టికల్స్ అమల్లో ఉన్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సెకండ్ ఇయర్ ఇంగ్లీష్‌లో కూడా ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ఇక ఈ ప్రతిపాదనల ప్రకారం భవిష్యత్తులో అన్ని భాషా సబ్జెక్టుల్లోనూ ఇంటర్నల్ మార్కులు అమలు చేయనున్నారు. దీంతో హెచ్ఈసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లలోని ప్రతి సబ్జెక్టుకు 20 ఇంటర్నల్ మార్కులు కేటాయించబడతాయి. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ సిలబస్‌లో మార్పులు చేయడం పాటు పరీక్షల విధానంలోనూ ఈ మార్పులను చేర్చాలని బోర్డు యోచిస్తోంది. పాఠ్య ప్రణాళిక రివిజన్ కమిటీ నిపుణుల సిఫారసుల ఆధారంగా ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందజేశారు. ప్రభుత్వం అనుమతిస్తే ఈ ఏడాది నుంచే పరీక్షల విధానంలో కొత్త మార్పులు అమల్లోకి రావచ్చు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం..
## రెండ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు



**న్యూఢిల్లీ,:** ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విఫా తుఫాన్ అవశేషం కావడంతో బలపడుతుందని ఐఎండీ అంచనా వేసింది. 7.5కి.మీ వరకు అల్పపీడనం వ్యాపించింది. ఛత్తీస్‌ఘడ్ మీదుగా ద్రోణి, మరో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. వచ్చే రెండు రోజులు ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. తీరం వెంబడి గరిష్టంగా 60కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. భారీ వర్షాలు కురిస్తాయి కాబట్టి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. నీరు, కరెంటు రెండూ కలిస్తే ప్రమాదం ఉంది. టీవీ, ఫ్రిజ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ప్లగ్‌ని తీసేయండి. లేదంటే విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉంది. కొన్నిసార్లు వరదలపై అవగాహన ఉండదు. అయితే ఇంట్లోకి వర్షపు నీరు వచ్చే అవకాశం ఉన్నట్లయితే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం చాలా మంచిది. ఆహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీటిని చూసుకోవాలి. మీరు ఆరోగ్యంగా ఉంటే.. ఎంతైనా సంపాదించుకోవచ్చు. రోడ్డుపై వర్షం కురుస్తున్నప్పుడు ప్రయాణం ప్రమాదకరం.

## భారత్-యూకే మధ్య వాణిజ్య ఒప్పందం
## రైతులకు ఎలా లాభం అంటే..



**న్యూఢిల్లీ,:** భారత్, యూకే మధ్య "స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)" కుదిరింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు యుకె ప్రధాని కీర్ సమక్షంలో వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మరియు బ్రిటిష్ వాణిజ్య మంత్రి జోనాథన్ రేనాల్డ్స్ ఈ ఒప్పందంపై సంతకం చేశారు. ఈ ఒప్పందం భారతదేశ రైతులకు ప్రయోజనం చేకూర్చబోతోంది. భారత వ్యవసాయ ఉత్పత్తులు, ప్రాసెస్ చేసిన ఉత్పత్తులు ఇప్పుడు బ్రిటిష్ మార్కెట్‌లో సుంకాలు ప్రవేశించే వెసులుబాటు దొరికింది. భారత రైతులు, యూరప్ దేశాల రైతుల కన్నా మెరుగైన ప్రయోజనాలు పొందుతారు. పసుపు, మిరియాలు, యాలకుల వంటి భారతీయ ఉత్పత్తులు, మామిడి గుజ్జు, ఊరగాయలు, పప్పు ధాన్యాలు, ప్రాసెస్ చేసిన ఉత్పత్తులు కొత్త ఒప్పందం ప్రకారం సుంకాలు లేకుండా యూకే మార్కెట్‌లోకి వెళ్తాయి. ఇది రైతుల మార్కెట్ పరిధిని పెంచుతుంది. వారికి లాభాలను తీసుకువస్తుంది. యూకే నుంచి వచ్చే దిగుమతులు కూడా విస్తారమైన భారతీయ మార్కెట్ లోకి ప్రవేశిస్తాయి. అయితే, సున్నితమైన భారత దేశ వ్యవసాయ రంగాన్ని బ్రిటిష్ దిగుమతుల నుంచి రక్షించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెబుతోంది. దేశీయ రైతులపై ప్రభావం పడకుండా చూసుకోవడానికి పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఓట్స్,తినదగిన నూనెలపై ఎటువంటి సుంకం రాయితీలు ఉండవు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారతదేశ మత్స్య రంగానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కేరళ మరియు తమిళనాడు వంటి తీరప్రాంత రాష్ట్రాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. యూకేలో ప్రస్తుతం 4.2 శాతం నుంచి 8.5 శాతం వరకు రొయ్యలు, ట్యూనా, చేపలు, మాంసంపై సుంకాలు ఉన్నాయి. ఈ ట్రేడ్ డీల్ తర్వాత ఈ ఉత్పత్తులు ఎలాంటి సుంకం లేకుండా యూకే మార్కెట్‌లోకి వెళ్తాయి. తోలు, ఫుట్ వేర్, దుస్తుల ఎగుమతి కూడా సులభం అవుతుంది. యూకే నుంచి దిగుమతి చేసుకునే కార్లు, విస్కీ, వైద్య పరికరాలు భారతదేశానికి చౌక ధరలకు దొరుకుతాయి.

# గాజాలో అన్నమో రామచంద్రా!

### వెంటాడుతున్న ఆహార కొరత, పౌష్టికాహార లోపం
### తిండి లేక 111 మంది మృతి...
### 80 మందికిపైగా చిన్నారులే
### మానవతా సాయంపై ఇజ్రాయెల్ ఆంక్షలు

కల్లోలిత గాజాలో ఆకలి కేకలతో జనం పిట్టల్లా రాలిపోతున్నారు. ఎటు చూసినా మనసును కలిచివేసే దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఇజ్రాయెల్ కఠిన ఆంక్షలతో ఆహారం, మానవతా సాయం అందక పాలస్తీనా పౌరుల డొక్కలెండిపోతున్నాయి. రోజుల తరబడి తిండి లేక నీరసించి, ప్రాణాలు విడిచేస్తున్నారు. తాజాగా 24 గంటల వ్యవధిలోనే కనీసం 15 మంది మరణించారు. వీరిలో నలుగురు చిన్నారులు ఉన్నట్లు గాజా అరోగ్య శాఖ ప్రకటించింది. ఆకలి చావులు ఎలా అడ్డుకోవాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తంచేసింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం మొదలైన తర్వాత గాజాలోని పాలస్తీనా పౌరులకు ఒక్కసారిగా కష్టాలు వచ్చిపడ్డాయి. కనీస సౌకర్యాల సంగతి పక్కనపెడితే కడుపునిండా తిండి దొరకడమే గగనంగా మారింది. అధికారిక గణాంకాల ప్రకారమే ఇప్పటివరకు 111 ఆకలి చావులు సంభవించాయి. వీరిలో 80 మందికిపైగా చిన్నారులే ఉండడం గమనార్హం. గాజాలో అత్యంత భయానక వాతావరణం కనిపిస్తోందని సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తంచేసింది. నిత్యం ఇజ్రాయెల్ దాడుల్లో అమాయక జనం బలైపోతున్నారని వెల్లడించింది. ఆకలి చావులు సంభవిస్తుండడం ఇటీవలి కాలంలో అతిపెద్ద సంక్షోభమని స్పష్టంచేసింది.

### ప్రాణాలకు తెగిస్తేనే..

ఉత్తర గాజాలోని ఓ ఆసుపత్రిలో ఆరేళ్ల బాలుడు యూసుఫ్ అల్-సఫాదీ మరణించాడు. తల్లి పాలు అందక అతడు మృతిచెందినట్లు బంధువులు చెప్పారు. యూసుఫ్ తల్లికి కొన్ని నెలలుగా సరైన పౌష్టికాహారం దొరకడం లేదు. అనారోగ్యం బారినపడింది. తన బిడ్డకు స్తన్యం ఇవ్వడానికి ఆమె వద్ద పాలు లేకుండాపోయాయి. చివరకు యూసుఫ్ ప్రాణమే పోయింది. బయట ఆవు పాలు, గేదె పాలు కొందామన్న ఎక్కడా లేవు. ఒకవేళ దొరికినా లీటర్ 100 డాలర్లు(రూ.8,639) చెబుతున్నారు. 13 ఏళ్ల బాలుడు అబ్దుల్ హమీద్ అల్-గల్బాన్‌ది మరో వ్యథ. అతడికి చాలా రోజులుగా తిండి లేదు. చివరకు మృత్యువు కబళించింది. గాజాలో ఆకలి చావులుగా గత ఐదు నెలలుగా కొనసాగుతున్నాయి. గాజాలోకి



మానవతా సాయం సరఫరా కాకుండా ఇజ్రాయెల్ సైన్యం అడ్డుకుంటోంది. విదేశాల నుంచి ఆహారం, నీరు, ఇంధనం, ఔషధాలు, నిత్యావసరాలు రానివ్వడం లేదు. ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తి మేరకు మే నెలలో ఆంక్షలు కొంత సడలించింది. మానవతా సాయాన్ని పరిమితంగానే అనుమతిస్తోంది. ఐక్యరాజ్యసమితి మద్దతున్న గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్(జీహెచ్ఎఫ్) గాజా ప్రజలకు ఆహారం, నిత్యావసరాలు సరఫరా చేస్తున్నప్పటికీ అవి ఏ మూలకూ చాలడం లేదు. ఆహార పంపిణీ కేంద్రాల వద్ద బారులు తీరిన జనంపై ఇజ్రాయెల్ సైన్యం విచ్చలవిడిగా కాల్పులు జరుపుతోంది. ఈ కాల్పుల్లో 1,000 మందికిపైగా పాలస్తీనియన్లు మరణించారు. కడుపు నింపుకోవాలంటే ప్రాణాలకు తెగించాల్సిన పరిస్థితి దాపురించింది.

### అభాగ్యుల ఎదురుచూపులు

ప్రపంచంలోనే అతిపెద్ద బహిరంగ జైలుగా పేరుగాంచిన గాజా స్ట్రిప్‌లో 20 లక్షల మందికిపైగా నివసిస్తున్నారు. ఒకవైపు ఆహార లేమి, మరోవైపు పౌష్టిహాకార లోపం జనాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఆహారం దొరకడం ఒక ఎత్తయితే, అది నాణ్యంగా లేకపోవడం మరో సవాల్‌గా మారింది. చాలినంత తిండి లేక అల్లాడుతున్నారు. చాలామంది అర్ధాకలితో కాలం గడపాల్సి వస్తోంది. ఆకలి భూతం ప్రతి ఇంటి తలుపును తడుతోంది. ఆదుకొనే ఆపన్నహస్తాల కోసం అభాగ్యులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇజ్రాయెల్ దయ తలిస్తే తప్ప గాజా పౌరులు బతికి బట్ట కట్టే పరిస్థితి లేదని ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటేరస్ వ్యాఖ్యానించారు.

### నిండిపోయిన ఆసుపత్రులు

పౌష్టికాహార లోపంతో అనారోగ్యం పాలై ఆసుపత్రు ల్లో చేరుతున్న బాధితుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. బాధితులకు చికిత్స చేయడానికి సరైన సదుపాయాలు కూడా లేవని, వారు తమ కళ్ల ముందే మరణిస్తున్నారని, ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామని సెంట్రల్ గాజాలోని అల్-అక్సా హాస్పిటల్ వైద్యుడు ఖలీల్ అల్-దక్రాన్ తెలిపారు. ఇజ్రాయెల్ సైన్యం కాల్పుల్లో గాయపడినవారితో ఆసుపత్రులో నిండిపోయాయని, ఇతర రోగులను చేర్చులేకపోతున్నామని మరికొందరు డాక్టర్లు వెల్లడించారు. గాజాలో ప్రస్తుతం 6 లక్షల మందికిపైగా జనం పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు అంచనా. వీరిలో 60 వేల మంది గర్భిణులే కావడం గమనార్హం. ఆహార లేమికి తోడు డీహైడ్రేషన్, రక్తహీనతతో గర్భిణులు మరణం అంచులకు చేరుకుంటున్నారు. మరోవైపు ఇజ్రాయెల్ సైన్యం గాజాను పూర్తిగా ఖాళీ చేయించే పనిలో నిమగ్నమైంది.

### ప్రపంచ దేశాలు స్పందించాలి

గాజా పరిణామాలపై 100కిపైగా అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఆకలి చావులు ఆపడానికి వెంటనే చర్యలు చేపట్టాలని, తక్షణమే కాల్పుల విరమణ పాటించేలా ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశాయి. టన్నుల కొద్దీ ఆహారం, నీరు, ఔషధాలు గాజా బయటే ఉండిపోయాయని, ఇజ్రాయెల్ ఆంక్షల కారణంగా అవి పాలస్తీనా పౌరులకు అందడం లేదని మెర్సీ కార్ప్స్, నార్వేజియన్ రెఫ్యూజీ కౌన్సిల్, డాక్టర్స్ వితౌట్ బోర్డర్స్ తదితర సంస్థలు వెల్లడించాయి. ఇజ్రాయెల్ దమనకాండ వల్ల గాజాలో మృత్యుఘోష మొదలైందని, ఆకలి చావులు పెరిగిపోతున్నాయని వెల్లడించాయి. ప్రపంచ దేశాలు ఇప్పటికైనా స్పందించాలని, గాజా ప్రజల ప్రాణాలు కాపాడాలని స్వచ్ఛంద సంస్థలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు బుధవారం ఉమ్మడిగా లేఖ విడుదల చేశాయి.

# పోలవరం వద్ద 651 టీఎంసీల మిగులు!

### తెరపైకి ఏపీ సరికొత్త వాదన
### కేవలం 200 టీఎంసీల తరలింపునకే
### గోదావరి-బనకచర్ల అనుసంధానం
### బొల్లపల్లి రిజర్వాయర్ సామర్థ్యం
### 200 టీఎంసీలకు పెంచుకోవచ్చు
### బనకచర్లపై సీడబ్ల్యూసీ కొర్రీలకు ఏపీ ప్రభుత్వ సమాధానాలు



హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టు వద్ద 75 శాతం నీటిలభ్యత ఆధారంగా 2,191 టీఎంసీల నీరు ఉండగా, 50 శాతం వార్షిక నీటిలభ్యత విశ్లేషణల ఆధారంగా అక్కడ తమ రాష్ట్రానికి 2,842 టీఎంసీల నీరు ఉందని ఏపీ ప్రభుత్వం సరికొత్త వాదనను తెరపైకి తీసుకొచ్చింది. 75 శాతం లభ్యత ఆధారంగా గోదావరి ట్రిబ్యునల్ జరిపిన కేటాయింపుల మేరకు ఎగువ రాష్ట్రాలన్నీ తమ నీటి వాటాలను పూర్తిస్థాయిలో వాడుకున్నా, పోలవరం వద్ద 651 (2842-2191) టీఎంసీల మిగులు జలాల లభ్యత ఉంటుందని అభిప్రాయపడింది. తాము కేవలం 200 టీఎంసీల జలాల తరలింపు కోసమే గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును ప్రతిపాదించినట్టు స్పష్టం చేసింది. బేసిన్ పరిధిలోని అన్ని రాష్ట్రాలు తమ ప్రస్తుత అవసరాల మేరకు నీటిని వాడుకున్నా ఏటా సగటున 3,000 టీఎంసీల గోదావరి నీరు పోలవరం ప్రాజెక్టు నుంచి సముద్రంలోకి కలిసిపోతున్నాయని పేర్కొంది. ఏపీ ప్రభుత్వం సమర్పించిన బనకచర్ల ప్రాజెక్టు ప్రీఫిజిబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)పై కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) లేవనెత్తిన అభ్యంతరాలు, సందేహాలకు వివరణలిస్తూ ఈ నెల 14న ఆ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. 75 శాతం లభ్యత ఆధారంగా గోదావరి ట్రిబ్యునల్ జరిపిన కేటాయింపుల మేరకు బేసిన్ పరిధిలోని మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు తమ పూర్తి వాటా జలాలను వాడుకుంటే బనకచర్ల ప్రాజెక్టుకు నీటిలభ్యత ఉంటుందా? అని సీడబ్ల్యూసీ లేవనెత్తిన ప్రశ్నకు ఏపీ ప్రభుత్వం పైవిధంగా బదులిచ్చింది.

### వరద జలాలంటే.. మిగులు జలాలే

బనకచర్ల ప్రాజెక్టు ద్వారా 18,000 క్యూసెక్కుల వరద జలాలను కృష్ణానది (ప్రకాశం బరాజ్)కి తరలిస్తామని ఏపీ ప్రతిపాదించగా.. వరద జలాలను ఎలా నిర్వచిస్తారు? ఎలా లెక్కిస్తారు? ఈ మేరకు వరద జలాల తరలింపునకు గోదావరి ట్రిబ్యునల్ తీర్పు అంగీకరిస్తుందా? అని సీడబ్ల్యూసీ కొర్రీలు వేయగా, వరద జలాలు అంటే మిగులు జలాలే అని ఏపీ కొత్త భాష్యం చెప్పింది. 75 శాతం లభ్యత ఆధారంగా బేసిన్ పరిధిలోని అన్ని రాష్ట్రాలకు కేటాయించిన జలాలు పోగా అదనంగా లభ్యతలోకి ఉండే మిగులు జలాలే వరద జలాలని ఏపీ సర్కారు నిర్వచించింది. గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు అనుగుణంగానే బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించినట్టు సమర్థించుకుంది. 75 శాతం లభ్యతకు మించి పోలవరం వద్ద ఉండే జలాలను మిగులు వరద జలాలుగా పరిగణించినట్టు తెలిపింది. గోదావరి ట్రిబ్యునల్ తీర్పులో వరద జలాల ప్రస్తావన లేకపోవడం.. బేసిన్‌లో చివరి రాష్ట్రాలకు ఆ జలాలను వాడుకునే హక్కును నిషేధించదని స్పష్టం చేసింది. 2000-2015 మధ్యలోని 15 ఏళ్లలో ఏటా పోలవరం ప్రాజెక్టు నుంచి సముద్రంలోకి విడుదల చేసిన జలాల మొత్తం నుంచి ఎగువ రాష్ట్రాలు వాడుకోని జలాల వాటాను తీసివేయగా, మిగిలే జలాలను లెక్కించి వాటి లభ్యత ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించినట్టు తెలిపింది.

### మా రాష్ట్రానికి వచ్చే జలాలు మావే...

ఎగువ రాష్ట్రాలన్నీ తమ వాటా జలాలను వాడుకోగా తమ భూభాగంలోకి ప్రవేశించే మిగులు జలాలను వాడుకునే హక్కు బేసిన్‌లో చివరి రాష్ట్రంగా తమకు ఉంటుందని ఏపీ స్పష్టం చేసింది. న్యాయపరంగా, హైడ్రాలజికల్ సిద్ధాంతాల పరంగా బేసిన్ చివరి రాష్ట్రాలు మిగులు జలాలను వాడుకోవడం ఎగువ రాష్ట్రాల హక్కులను హరించినట్టు కాదని తేల్చి చెప్పింది.

### నిల్వ సామర్థ్యం 200 టీఎంసీలకు పెంచుకోవచ్చు..

ప్రణాళిక సంఘం సిఫారసుల ఆధారంగా 2010లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సాగునీటి ప్రాజెక్టులు కనీసం 75 శాతం లక్ష్యాలను సాధించాల్సి ఉంటుందని, బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రోజూ 2 టీఎంసీల జలాలను తరలించాలనే లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని సీడబ్ల్యూసీ ఏపీని ప్రశ్నించింది. 75-50 శాతం లభ్యత ఆధారంగా పోలవరం ప్రాజెక్టు వద్ద అందుబాటులో ఉండే మిగులు వరద జలాల ఆధారంగా ఈ ప్రాజెక్టును ప్రతిపాదించామని, బొల్లపల్లి వద్ద నిర్మించనున్న జలాశయంలోకి 152 టీఎంసీలను నిల్వ చేస్తామని ఏపీ బదులిచ్చింది. నాలుగు వైపులా కొండలు ఉండడంతో ఈ జలాశయ సామర్థ్యాన్ని 200 టీఎంసీలకు పెంచుకోవచ్చని తెలిపింది.

# రిజర్వేషన్లకు అడ్డెవరు?





స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే అంశం ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం మేరకు బీసీలకు గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో ఈ రిజర్వే షన్లను తేవాల్సి ఉంది. ఈ మేరకు మూడు నెలల కిందటే శాసనసభ, మండలిలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రభుత్వం ఆమోదించుకుంది. గవర్నర్ అనుమతితో అదే బిల్లును కేంద్రానికి పంపింది. సెప్టెంబరు 30కల్లా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించి, ఫలితాలు ప్రకటించాలంటూ ఇటీవల హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో సర్కారులో కదలిక పెరిగింది. రాష్ట్రంలో 12,777 గ్రామ పంచాయతీలు, 5982 ఎంపీసీలు, 585 జెడ్పీటీసీ, ఎంపీపీలకు ఎన్నికలు నిర్వహిం చాల్సి ఉంది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు యాభై శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇబ్బందులు న్నాయి. భౌగోళిక, సామాజిక, ఆర్థిక సమస్యలు, రాజకీయ వెనుకబాటు, కులగణన సమాచారాన్ని దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నది. అసాధారణ సందర్భాల్లో యాభై శాతానికి మించి రిజర్వేషన్లు ఇచ్చేందుకు వీలుగా పంచాయతీరాజ్ చట్టసవరణకు ఆర్డినెన్స్ తేవాలని సర్కారు నిర్ణయించింది. దీనికీ రాష్ట్ర క్యాబినెట్ గ్రీన్‌సిగల్ ఇచ్చింది. అడ్డంకులను తొలగించడానికి ఇటు రాష్ట్రంలోని కాంగ్రెస్, అటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో సహకరించుకోవాల్సి ఉంది. గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించకపోవడంతో వచ్చే అరకొర నిధులకు కేంద్రం మోకాలడ్డుతున్నది. ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాల నిధులకు కోతలు పెడుతున్నది. పాలకవర్గాలు లేవనే సాకుతో గ్రామాలను ఎండబెడుతున్నది. ఎలాంటి న్యాయపరమైన లోపాలు తలెత్తకుండా చట్టపరంగా రిజర్వేషన్లను కల్పించడం ద్వారా పంచాయతీలను పరిపుష్టం చేయాల్సిన అవసరముంది. అణగారిన వర్గాలు, సామాజిక తరగతుల పట్ల వివక్ష చూపించే బీజేపీకి, బీసీలకు రిజర్వేషన్లను కల్పించడం ఇష్టం లేనట్టుగా ఆపార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను బట్టి స్పష్టమవుతున్నది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లల్లో ముస్లింలకు పది శాతం కలపడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు కేంద్రమంత్రి బండి సంజరు మాట్లాడారు. అలాగే రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని చేర్చడం కుదరదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు ఢిల్లీలో మీడియాతో వాఖ్యానించారు. అసలు ఈ మాటలు రాష్ట్ర బీజేపీ అంటున్నదా? లేక కేంద్రం ఆలోచనలు వీళ్లు బయటపెడుతున్నారా? అనేది ఇప్పుడు ప్రజలకు మిలియన్ డాలర్ల ప్రశ్న. కాగా యూపీ, గుజరాత్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు ఇప్పటికే అమలవుతున్నాయి. తమిళనాడులోనూ అమలు చేస్తున్నారు. మరి తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఎందుకు అడ్డు పడుతున్నారో సమాధానం చెపాల్సిన అవసరముంది. ఇది బీజేపీ రెండు నాల్కల ధోరణిని నిదర్శనంగా కనిపిస్తున్నది. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా జనాభా బీసీలదే. వారికి రాజకీయ ప్రయోజనాలు కల్పించడంలో రాష్ట్ర సర్కారు రాజీపడకూడదు. కేంద్రంపై ఒత్తిడి తేవడం ద్వారా బిల్లును ఆమోదింపచేసుకోవాలి. తద్వారా వారి రాజకీయ వెనుకబాటును దూరం చేయగలగాలి. రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన కేవలం సమాచారం మాత్రమే కాదనీ, తెలంగాణకు నిర్వహించిన మెగా హెల్త్‌చెకప్ అని సీఎం రేవంత్ ప్రకటించారు. బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయాన్ని అమలుచేసేందుకు ఈ నివేదిక ఉపయోగపడుతుందని చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీలో రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇచ్చి, ఇప్పుడు పార్లమెంటులో ఆమోదానికి పెట్టడానికి, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి బీజేపీ వెనుకాడుతున్నది. కేంద్రంలో బీసీ ప్రధానమంత్రి ఉన్నా. రిజర్వేషన్ల బిల్లుపట్ల కేంద్రం ఉదాసీనంగా వ్యవ హరిస్తుండటం గర్హనీయం. కేంద్రం కోర్టులోనే బీసీ రిజర్వేషన్ల బాల్ ఉన్నది. న్యాయపరమైన సమస్యలు తలెత్త కుండా ఆర్డినెన్స్ తేవాలని రాజకీయపార్టీలు, బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రేవంత్ సర్కారు కేంద్రంపై ఒత్తిడి చేసి మరీ బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోక్షం కలి గేలా గట్టి చర్యలు చేపట్టాలి. అప్పుడే బీసీలకు సామాజిక, రాజకీయ న్యాయం జరుగుతుంది.